




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 127 | ది. 18-7-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 127 | Date : 18-7-2025 | Friday | Pages : 8 | Rs.1/-




గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ కేంద్ర మంత్రి పి అశోకగజపతిరాజు ని వారి స్వగృహంలో కలిసి అభినందనలు తెలియజేసిన బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ -విజయనగరం,జూలై 17 (వార్తాప్రభ) :

# రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి ఎన్నటికీ మరువలేనిది

## -సాగునీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- సీమ కరవు, రైతుల కష్టాలు తెలిసిన వాణ్ని...నీళ్లతోనే బతుకులు మారతాయని నమ్మిన వ్యక్తిని
- సీమలో నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్...ఆచరణ నాది
- గత ప్రభుత్వం హంద్రీనీవాకు రూపాయైనా ఖర్చు పెట్టిందా.?
- సంక్షేమం ఇవ్వడం గొప్పగా భావించడం లేదు..బాధ్యతగా స్వీకరిస్తున్నాం.
- రాయలసీమంటే వాళ్లది ఓట్ల రాజకీయం...నాది అభివృద్ధి సంకల్పం.
- నీటికోసం తెలుగు రాష్ట్రాల మధ్య ఘర్షణ వద్దు...ఇచ్చిపుచ్చుకుందాం
- సాగునీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి 3 పంపుల ద్వారా హంద్రీనీవాకు నీటిని విడుదల చేసిన సీఎం
- జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- రికార్డు సమయంలో ప్రాజెక్టు పనుల పూర్తిలో భాగస్వామ్యమైన మంత్రులు, అధికారులకు అభినందన








**నందికొట్కూరు, జూలై 17 (వార్తాప్రభ) :** రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తిని జీవితంలో ఎప్పటికీ మరవలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్రలోనే ఇదొక శుభదినం అని తెలిపారు. హంద్రీనీవా పేజ్-1లో భాగంగా పూర్తైన కాల్వలకు నంద్యాల జిల్లా, మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి గురువారం నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశమైన ముఖ్యమంత్రి వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**సీమ కరవు, కష్టాలు తెలిసిన వాణ్ని..** సీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని ముఖ్యమంత్రి అన్నారు. సీమ దశను మార్చేది నీళ్లేనని స్పష్టం చేశారు. 'నాలుగు సార్లు సీఎంగా నేను ఎన్నో కార్యక్రమాలు చేశాను. నేను ఈ ప్రాంతంలోనే పుట్టి , పెరిగాను. సీమ కరువు, కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు అనంతపురం జిల్లాలో వేరుశెనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాను. సీమలో కరువు వల్ల పశువులకు గడ్డి కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొంటే వేరే ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి ఆ పశువులను కాపాడాం. ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా, ఎడారిగా మారిపోతుందని..ఎవరూ కాపాడలేరని బాధపడే పరిస్థితి ఉంది. రాయదుర్గం ఎడారిగా మారుతుంటే వందల కోట్ల ఖర్చుతో అనేక కార్యక్రమాలు చేశాం' అని సీఎం అన్నారు.

**సీమ చరిత్రను తిరగరాసిన వ్యక్తి ఎన్టీఆర్..** ఎన్టీఆర్ కరువు సీమ చరిత్రను తిరగరాశారని సీఎం అన్నారు. అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని మరికొందరు రాజకీయాలు చేశారని మండిపడ్డారు. 'ఆనాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ . ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో జరిగిన చర్చలో నా సీమకు నీరిచ్చాకే చెన్నైకి నీరు ఇస్తానని తేల్చి చెప్పారు. 1995లో నేను ఉరవకొండలో హంద్రీనీవాకు శ్రీకారం చుట్టాను. అందరూ అసాధ్యం అనుకున్నారు. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదనే ఉద్దేశంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ.3,890 కోట్లు విడుదల చేశాను. 100 రోజుల్లో పనులు పూర్తి చేసి పంప్ లు ఆన్ చేశాం. మరో 15 రోజుల్లో చివరి వరకూ నీళ్లిచ్చి అన్ని చెరువులు నింపే బాధ్యత నేను తీసుకుంటా' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఇదీ ...సీమపై మా కమిట్ మెంట్..** హంద్రీనీవా ఫేజ్-2 కూడా పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ముఖ్యమంత్రి వివరించారు. దీన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, ఇది రాయలసీమపై టీడీపీకి ఉన్న కమిట్ మెంట్ అని అన్నారు. '3,850 క్యూసెక్కుల నీరు అంటే దాదాపుగా 4 టీఎంసీల నీరు ఈ కాల్వ ద్వారా తీసుకెళ్లవచ్చు. 40 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు అవకాశం వచ్చింది. ఈ శుభ సందర్భంలో రైతన్నలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, నిర్మాణ సంస్థలకు అభినందనలు. GOOD JOB AND BIG CONGRATULATIONS చెబుతున్నాను. ఎవరైనా ఒక మంచి పని చేస్తే దాన్ని మనం గుర్తించాలి. మీ అందరి పట్టుదల, కృషి, చిత్తశుద్ధి వల్లే ఇది సాధ్యమైంది. సీమ చరిత్రలో 6 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని ధైర్యంగా చెబుతున్నాం.

# కేసీఆర్ వచ్చి సూచనలు ఇస్తే స్వీకరిస్తాం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కేసీఆర్ కుటుంబం కడుపు నిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని విమర్శ
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సూచన
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 17 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని ఆరోపించారు. కేసీఆర్ మొదట అసెంబ్లీకి రావాలని సూచించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు. బతుకమ్మ చీరలు, కేటీఆర్ కిట్ మినహా పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు రాయడం ఆపేసి, ఒక ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు, రోస్టర్ అమలు పై దృష్టి పెట్టాలి

- కేంద్ర పథకాలు సక్రమంగా అమలు చేయలి
- బ్యాంకు రుణాల మంజూరు, స్వయం ఉపాధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి నిలపాలి
- జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్





**విజయవాడ,జూలై 17 (వార్తాప్రభ) :** అధికారులు క్రమశిక్షణ, నిబద్ధతతో వెనుకబడిన తరగతుల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేయాల్సి అవసరం ఉందని జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా గురువారం స్టేట్ గెస్ట్ హౌస్, వివంతా హోటల్ లో వివిధ ప్రభుత్వ సంస్థ ల్లో ఓబీసీ రిజర్వేషన్లు, రోస్టర్ అమలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీపై జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సీపెట్ (సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ & టెక్నాలజీ) సంస్థపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేసారు, ఆ సంస్థ కార్యకలాపాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆ సంస్థ ప్లాస్టిక్ కోర్సుల్లో ఇస్తున్న శిక్షణ, అనంతరం శిక్షణ పొందిన వారికి వస్తున్న ఉద్యోగ అవకాశాలను (ప్లేస్ మెంట్స్) ను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా శిక్షణ పొందిన వారు అందుకునే సర్టిఫికెట్స్ వారికి ఉపయోగపడే విధానాన్ని సీపెట్ డైరెక్టర్ డాక్టర్. సీహెచ్. శేఖర్ గౌరవ చైర్మన్ కు వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ కు స్వాగతం తెలియజేస్తూ రాష్ట్రంలో ఓబీసీ రిజర్వేషన్స్ ఏ విధంగా అమలు అవుతున్నాయో గౌరవ చైర్మన్ అడిగి తెలుసుకున్నారన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో వివిధ ఖాళీల భర్తీ ముఖ్యంగా పర్మినెంట్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పోస్టుల్లో అమలు చేస్తున్న రిజర్వేషన్స్, రోస్టర్ విధానాలు కేంద్ర, రాష్ట్ర విధానాలకు అనుగుణంగా పాటిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా బీసీ రిజర్వేన్స్ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి 56 బీసీ కార్పొరేషన్స్ కు చైర్మన్లను నియమించారన్నారు. ఆయా కార్పొరేషన్ల ద్వారా బీసీ లకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. యూనియన్ బ్యాంకులో అమలౌతున్న ఓబీసీ రిజర్వేషన్లు, బ్యాక్ లాగ్ పోస్టుల అమలు తదితర విషయాలను గౌరవ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రోస్టర్ అమలు వంటి విషయాలు బ్యాంకుల్లో ఏవిధంగా అమలు చేస్తున్నారో ఆ సంస్థ జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కర్ రావు, రీజనల్ బ్యాంకు మేనేజర్ ఎంవీ తిలక్, లీడ్ బ్యాంకు మేనేజర్ కే. ప్రియాంక లను అడిగి తెలుసుకున్నారు.


**IN THE COURT OF THE 2ND ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**

IP No: 69/2024

Between

Jakka Veera Swamy ---------Petitioner

And

Janjanam Balakrishna and 15 others ---------Respondents

To

**R14 :** Polana Lavanya W/o Raju, Hindu, aged 35 years, Sai Apartments, Yanamalakuduru (V), Vijayawada Rural, NTR Dist. Pin : 520007 Cell No.7889141696

**R15 :** Nagothi Babu S/o Raghavulu, Hindu, Aged 60 Years, Bangaraiah Kottu St, Chittinagar, Vijayawada, NTR Dist Pincode : 520001. Cell No.9299557494

**R16 :** Vangaru Ramesh S/o Nageshwar Rao Hindu, Aged 45 years, Narayana Nagar, Ratnala cheruvu, Mangalagiri, Guntur Dist. Pin : 522503. Cell No : 9292150540

పై నెంబర్ IP పిటిషన్ లో Respondents No.s, 14, 15, and 16 కి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ, తీసికొనక కాలయాపన చేయుచుండుట వలన, శ్రీ కోర్టు వారు పేపరు ప్రచురణ ద్వారా ది.24-07-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు ది.24-07-2025 తేదీన ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించెదరు.

**వాయిదా తేదీ : 24-07-2025**

ఇట్లు :

**K.Mani Kumar**

**పిటీషనరు తరపున న్యాయవాది**

**Yanamalakuduru, Vijayawada**

**Cell No. 9347710363**


# రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం : మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,జూలై 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయింది అని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ రోజు మా మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన, సునీత లక్ష్మారెడ్డి పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయనీ, కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయిందన్నారు. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే మా కేటీఆర్‌కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టుకో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు. కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటున్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటున్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించు లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్‌ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు రేవంత్ రెడ్డికే ఉన్నది, మా కేటీఆర్‌కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసులు పెట్టారు.






# రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు: శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూలై 17 (వార్తాప్రభ) :** తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డిని పార్టీ హైకమాండ్ నిర్ణయించినప్పుడు జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. రేవంత్ పేరును హైకమాండ్ నిర్ణయించినప్పుడు అందరం కలిసి పని చేయాలని, ఆ నాయకుడికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందించాలని ఆలోచించామని చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాల మేరకే తామంతా నడుస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి మంచి నాయకుడని, ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉన్నారని చెప్పారు. గత ఏడాదిన్నర కాలంగా రేవంత్ ను దగ్గరగా ఉండి చూస్తున్నామని... ఒక బలమైన, విజనరీ నాయకుడి లక్షణాలు రేవంత్ లో కనిపిస్తున్నాయని కితాబునిచ్చారు. సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని... ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదలతో శ్రమించారని తెలిపారు. దానికి తోడు ఆయన ప్లానింగ్, టైమ్, అవకాశాలు అన్నీ కలిసి వచ్చాయని చెప్పారు. ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత మరొకటి పూర్తి చేసే పనిలో తాము ఉన్నామని తెలిపారు. ఆ లక్ష్య సాధనలో అనేక పాలసీ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.


**ఒరిజినల్ మరియు లింక్ డాక్యుమెంట్స్ పోయినవి**

నా పేరు పోలిమెట్ల శ్యాం ప్రసాద్, తండ్రి పోలిమెట్ల ఎలీషా. మాది కృష్ణా జిల్లా, బాపులపాడు మండలంలోని వేలేరు గ్రామం. నా పొలం వేలేరు గ్రామంలోని సర్వే నెంబరు 480 - 6 (ఖాతా నెంబరు 1661). నా పొలమునకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు, లింక్ డాక్యుమెంట్లు జిరాక్సులు తీసుకొను నిమిత్తము ద్విచక్ర వాహనంపై హనుమాన్ జంక్షన్ వెళుతుండగా, మార్గమధ్యంలో లింక్ డాక్యుమెంట్లు జారీ పడిపోయినవి. అవి ఎవరికైనా దొరికిన యెడల, ఈ క్రింది ఫోన్ నెంబర్ :90009 76719 కు సంప్రదించి అందజేయగలరని మనవి చేయుచున్నాను.

ఇట్లు : **పోలిమెట్ల శ్యాం ప్రసాద్,**

**వేలేరు, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా.**


# బెజవాడ అసోసియేషన్ లో ఘనంగా గురు పౌర్ణమి వేడుక

- న్యాయమూర్తులకు సత్కారం
- భారీ ఎత్తున అన్న సమారాధన.




**విజయవాడ లీగల్, జూలై 17 (వార్తాప్రభ) :** గురుపౌర్ణమి సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏకే భాషా ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది శ్రీ ఆకుల పాండురంగ విఠల్ సౌజన్యంతో విజయవాడ కోర్టు ప్రాంగణంలో జూలై 17న గురువులను గౌరవించుకుంటూ గౌరవ జడ్జిలు అతిథులుగా పాల్గొనగా న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు మరియు కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు భారీ ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి ఆకుల శేష సాయి గారు, రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యానంద గారు 13 వ అదనపు జిల్లా జడ్జి శ్రీ డి శేషయ్య గారు, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీమతి బి రాధా రాణి గారు, 7 వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ సి.హెచ్.ఎల్. శ్రీనివాసరావు గార్ల ను బెజవాడ బార్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ అయిన అధ్యక్షులు శ్రీ ఎ కె బాషా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కె.వి.రంగారావు, వైస్ ప్రెసిడెంట్ పిల్ల శ్రీనివాసరావు , జాయింట్ సెక్రటరీ వరహాలక్ష్మి, ట్రెజరర్ ముద్దాడ సత్యనారాయణ, లైబ్రరీ సెక్రటరీ కంచర్ల త్రినాథ్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పల్లగాని రవిబాబు, లేడీస్ సెక్రెటరీ కుమారి కె. అనురాధ, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ లు అతిథులను గౌరవంగా సత్కరించినారు. గౌరవ జడ్జిలు అందరూ న్యాయవాదులతో కలిసి కోర్టు ప్రాంగణంలో అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎమ్మెల్యే పంతం చొరవతో పూడిక తీత

### -హర్షం వ్యక్తం చేసిన రైతులు



**కాకినాడ రూరల్,జూలై 17 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో సుమారు 240 ఎకరాల ఆవ భూమిలోని మురుగు నీరు దిగువకు వెళ్ళక సుమారు సన్నకారు రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక జనసేన నాయకులు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వెంటనే కాలువ పూడిక తీత పనులు మొదలు పెట్టించి ఆ పనులను నేడు పరిశీలించి,సాగు కోసం ఏలేరు నుండి రావాల్సిన నీరు ఇంకా రాలేదని రైతులు తెలుపగా వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి తక్షణమే నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీనిపై స్థానిక, రైతులు,పెద్దలు హర్షం వ్యక్తం చేసారు.

## యార్లగడ్డను సత్కరించిన జర్నలిస్టులు



**గన్నవరం,జూలై 17 (వార్తాప్రభ) :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సమస్య ను అసెంబ్లీలో ప్రస్తావించటంతోపాటు, ఇళ్ల స్థలాలు ఇచ్చేలా క్యాబినెట్ తీర్మానానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును మచిలీపట్నంలో జర్నలిస్టులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మచిలీపట్నంలో నూతనంగా నిర్మించనున్న పోలీసు శిక్షణ కేంద్రం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం మచిలీపట్నం వచ్చిన ఎమ్మెల్యే వెంకట్రావు ను ఎపియుడబ్ల్యూజె ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో బందరు జర్నలిస్టు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభలో తొలిసారి జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడిన శాసనసభ్యులు మీరేనంటూ యార్లగడ్డను ప్రశంసించారు. తమ సమస్యల పట్ల స్పందించి, శాసనసభ దృష్టికి తీసుకెళ్లినందుకు యార్లగడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్లస్థలాల జీవో విడుదలకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఇళ్లస్థలాలు జీవో విషయంలో పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ శాస్త్రి, కొడాలి వేణు, సద్గుణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు మారబోయిన సంపత్ యాదవ్ కు నివాళి అర్పించిన "భేరి"



**హైదరాబాద్, జూలై 17 (వార్తాప్రభ) :** కీర్తిశేషులు మారబోయిన సంపత్ యాదవ్ దశదిన కర్మ కార్యక్రమానికి మారబోయిన రవి యాదవ్, మారబోయిన రాజు యాదవ్ ల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మరియు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ హాజరై ఘనంగా నివాళులర్పించారు. మసీద్ బండ కొండాపూర్ కి చెందిన మారబోయిన సంపత్ యాదవ్ ఆకస్మిక మరణం చిన్న వయస్సు లోనే కీర్తిశేషులు కావడం బాధాకరం. భేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలతో నివాళులర్పించి సంపత్ యాదవ్ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని నివాళులర్పించారు. ఆయన నివసించిన రోజుల్లో చేసిన మంచి పనులను జ్ఞాపకం తెచ్చుకుంటే నివాళులర్పించడం జరిగింది.

## హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా మెడివ్యాలి హాస్పిటల్ ఎం.డి,లయన్ పంచకర్ల రమేష్ చక్రవర్తి



**హనుమాన్ జంక్షన్,జూలై 17 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా లయన్,పంచకర్ల రమేష్ చక్రవర్తి పిఎంజెఎఫ్ 2025-2026 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లయన్ చక్రవర్తి హనుమాన్ జంక్షన్ లో మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ కు ఎం డి గాఉన్నారు. 1980 ఏర్పాటైన లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ లో ఫౌండర్ ప్రెసిడెంట్ గా డాక్టర్ కడియాల రామారావు 1980 నుండి రెండుసార్లు ప్రెసిడెంట్ గా వ్యవహరించారు. అలాగే 1982 నుండి వీరమాచినేని రామబ్రహ్మం రెండు సంవత్సరాలు , 1985 నుండి అవిర్నేని లక్ష్మీ నారాయణరావు రెండుసార్లు, చలసాని వేంకటేశ్వరరావు 1988 నుండి 3 సార్లు సంవత్సరాలు, పారిశ్రామిక వేత్త కూనపరాజు పుల్లంరాజు 1990 నుండి ఆరు సార్లు, విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ, పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ 2007 నుండి రెండుసార్లు, ఇప్పటి వరకు పనిచేసిన వారిలో 47 వ ప్రెసిడెంట్ గా పంచకర్ల రమేష్ చక్రవర్తి ఈ నెల 21 వ తేదీ పదవీ స్వీకారం చేయనున్నారు. ఇదే క్లబ్ లో వీరమాచినేని రామ బ్రహ్మం 2002- 2003 సంవత్సరంలో గవర్నర్ గా వ్యవహరించారు.ఈ క్లబ్ లో 55 మంది సభ్యులు ఉన్నారు. 2025-2026 సంవత్సరానికి నూతన కార్యవర్గం లో ప్రెసిడెంట్ గా పంచకర్ల రమేష్ చక్రవర్తి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. సెక్రెటరీ మాకినేని శ్రీనివాసరావు, ట్రజరర్ గా అక్కినేని రాఘవేంద్రరావు నియమితులయ్యారు. ఈ క్లబ్ జిల్లాలోనే ప్రత్యేకతను సంతరించుకుంది. పలు అవార్డులు ప్రశంశలు అందుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ రమేష్ చక్రవర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తారని ఆశిద్దాం.

# సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం - పజ్జూరు శ్రీనివాసరావు

- జి.కొండూరు పిఎసిఎస్ నూతన చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన పజ్జూరు శ్రీనివాసరావు
- ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు కు కృతజ్ఞతలు తెలిపిన పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ
- త్రిసభ్య కమిటీ సభ్యులను సత్కరించిన టీడీపీ మండల, గ్రామ కమిటీ నాయకులు







**జి.కొండూరు,జూలై 17 (వార్తాప్రభ) :** సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని జి.కొండూరు ది.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్(పిఎసిఎస్) నూతన చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు అన్నారు. గురువారం పి.ఏ.సి.ఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా టీడీపీ సీనియర్ నాయకులు జి.కొండూరు గ్రామానికి చెందిన పజ్జూరు శ్రీనివాసరావు,కమిటీ సభ్యులుగా చందా మరియమ్మ (జి.కొండూరు), అత్తి సుమలత (పినపాక) సోసైటీ కార్యాలయం లో భాధ్యతలు స్వీకరించారు. సోసైటీ పదవి బాధ్యతలు అప్పగించిన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కి త్రిసభ్య కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మరియమ్మ, సుమలత లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం గా సేవలందిస్తామని స్పష్టంచేశారు. సహకార సంఘం పరిధిలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి తీసుకురావడానికి తమవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రస్తుతం లాభాల బాటలో ఉన్న సొసైటీ టర్నోవర్ 20.22 కోట్లు నడుస్తుందని పేర్కొన్నారు.1160 మంది సభ్యత్వాలు కలిగి ఉన్న సహకార సంఘం దీర్ఘ,స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు సుమారు 696 మంది ఉన్నారని, రాబోయే కాలంలోనూ రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు.ముఖ్యంగా సహకార సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చైర్మన్ శ్రీనివాసరావు వెల్లడించారు.

**పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులకు ఘన సన్మానం:** స్థానిక పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పజ్జూరు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు(పర్సన్స్)కు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, స్థానిక టీడీపీ మండల, గ్రామ కమిటీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చాలు అందించి శాలువలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ వుయ్యూరు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), మైలవరం నియోజకవర్గ తెలుగురైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ మహిళా విభాగం కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని, గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు(బుల్లి), నాయకులు పటాపంచల నరసింహారావు, బడుగు రమేష్, పజ్జూరు వెంకటస్వామి, బాదినేని సీతారామరాజు, పజ్జూరు రామకృష్ణ(లాయర్), మాజీ సర్పంచ్ చందా చిననాగయ్య, బేతపూడి యేసు, శాగం వెంకటేశ్వరరెడ్డి, కందుల విశ్వకుమార్,వుయ్యూరు చంద్రశేఖర్, పజ్జూరు వెంకటేశ్వరరావు (టమాట మార్కెట్ వెంకయ్య), సొసైటీ సెక్రటరీ వడ్డిగంటి నాగరాజు, ముప్పూరి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, రైతులు,ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ బాలల కువృద్ధులకు దివ్యాంగుల కు అన్నదానం



**తిరువూరు,జూలై 17 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణ వాస్తవ్యులు ప్రముఖ సాక్షి టీవీ చానెల్ రిపోర్టర్ షేక్ సైదులు సాహెబ్ గారి కుమార్తె చిరంజీవి నజుమా పుట్టినరోజు సందర్భంగా ప్రార్థించే పెదవుల కన్న సహాయం చేసే చేతులు మిన్న అన్న స్ఫూర్తి తో తమ వంతు కర్తవ్యం గా తిరువూరు పట్టణం లోని శ్రీ భగవాన్ రమణమహర్షి స్వచ్ఛంద సేవాసంస్థ అనాధ ఆశ్రమం లోని దివ్యాంగుల కు వృద్ధులకు అనాధ బాలల కు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రముఖ ఎన్టీవీ ఛానెల్ రిపోర్టర్ జి బద్రి ప్రముఖ వన్ టీవీ చానెల్ రిపోర్టర్ గోపి ప్రముఖ టీవీ9 చానెల్ రిపోర్టర్ మురళి ప్రముఖ హెచ్ఎంటీవీ చానెల్ రిపోర్టర్ వెంకటేశ్వరరావు ప్రముఖ స్వతంత్ర టీవీ చానెల్ రిపోర్టర్ కిషోర్ ప్రముఖ సుమన్ టీవీ చానెల్ రిపోర్టర్ బుద్ర శీను తదితరులు పాల్గొన్నారు

## శ్రీ తిరుపతమ్మ కు ఘనంగా ఆషా డ మాసం సారె సమర్పించిన ఆలయంలో పనిచేస్తున్న సిబ్బంది





**పెనుగంచిప్రోలు, జూలై 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో పనిచేయుచున్న యావన్మంది సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ అమ్మవారికి మరియు పరివార దేవతలకు ఆషాడ మాసం సందర్భంగా పడమర బజార్లో ఉన్న శ్రీ అమ్మవారి విశ్రాంతి మండపం వద్ద నుండి మంగళ వాయిద్యాలతో, సన్నాయి, డోలు వాయిద్యములతో ఊరేగింపు తో సాంప్రదాయ బద్ధంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం నకు వచ్చి ఘనంగా సారె సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు,ధర్మకర్తలు, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా వత్సవాయి మండలం దేశి పాలెం గ్రామం నుండి మహిళా భక్తులు,మక్కపేట గ్రామం నుండి తిరుమలగిరి దేవ స్థానం చైర్మన్ కొమరగిరి భరద్వారాజ్ తో భారీగా మహిళా భక్తులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సారే సమర్పించారు,వారికి అర్చకులు వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం చేయడమైనది,వచ్చిన భక్తులకు భోజనాల ఏర్పాట్లు చేశారు.

# సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం - పజ్జూరు శ్రీనివాసరావు

- టిడిపి అధిష్టానానికి "నల్లపునేని" వినతి



**పెనుగంచిప్రోలు,జూలై 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో టీటీడీ మినహా మిగిలిన దేవాలయాలకు పాలక మండళ్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. కోటి నుంచి 20 కోట్ల రూపాయల ఆదాయం ఉన్న దేవాలయాలకు పాలక మండళ్ల నియమకానికి నిర్ణయం తీసుకుంది.5 కోట్ల రూపాయల ఆదాయం ఉన్న దేవాలయాలకు 9 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే 5 నుంచి 20 కోట్ల రూపాయల వరకు ఆదాయమున్న దేవాలయాలకు 11 మందితో, 20 కోట్ల రూపాయలపైగా ఆదాయమున్న దేవాలయాలకు 15 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. పాత పాలక మండళ్లను రద్దు చేస్తారని కొత్త వారికి అవకాశం కల్పిస్తారని విస్తృత ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో దేవాలయాల పాలక మండళ్లకు పలువురి పేర్లను కూడా సోషల్ మీడియాలో ప్రచారంలోకి తీసుకొచ్చారు.ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులోని శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మవారి దేవస్థానం.ఇది ఉమ్మడి జిల్లాలో విజయవాడ శ్రీకనకదుర్గమ్మవారి ఆలయం తరువాత రెండవ స్థానంలో ఉంది. ఈ ఆలయ పాలకవర్గం గడువు నవంబర్ లో ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం గడువు పూర్తి కానుంది. దీని తో పలువురు ఆలయ చైర్మన్ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. నియోజవర్గ నాయకత్వం ఎవరిని అందలం ఎక్కిస్తుందోనని ఆశావాహులు తమ బలాలను స్థానిక నాయకులకు తెలిపి అధిష్టానం నుంచి తమ పేరు వచ్చేలా చేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చైర్మన్ పదవి తనకే అవకాశం ఇవ్వాలంటూ నల్లపునేని, వెంకటేశ్వర రావు (కొండ) కోరుతున్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి పని చేస్తూ ఉన్నానని మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నలుపునేని కొండ తెలుపుతున్నారు. మండల నాయకుల ఆదేశాలను తను ఎప్పుడు తప్పలేదని రాష్ట్ర నాయకత్వం కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ఆదేశాలు ఉండటంతో పార్టీ కోసం ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ విజయం కోసం కృషి చేస్తున్న తనకు ఈసారి చైర్మన్ అవకాశం కల్పించాలని స్థానిక మండల పార్టీ పెద్దలను నియోజకవర్గ పెద్దలను కోరినట్లు " వార్త ప్రభ " కు గురువారం ఆయన తెలిపారు.. తెలుగుదేశం పార్టీ అధిష్టానం "నల్లపునేని " విజ్ఞప్తి ని పరిగణలోకి తీసుకుంటుందో... లేదో వేచి చూద్దాం.....?

## పేదలకు అన్నదానం



**రెడ్డిగూడెం,జూలై 17 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం, నరుకుళ్ళపాడు గ్రామ పంచాయతీ శివారు ఓబులాపురం గ్రామానికి చెందిన నూనె నెహాన్ రోశిరెడ్డి మొదటి పుట్టిన రోజు సందర్భంగా రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ డేకేర్ సెంటర్ నందు నూనె రోసిరెడ్డి ఆశీస్సులతో నూనె అప్పిరెడ్డి ఆర్థిక సహాయంతో నిరుపేదలైన వృద్ధులకు ప్రేమవిందు (అన్న సంతర్పణ) చేశారు. వారికి సంస్థ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# అన్నదాతలకు అండగా సహకార సంఘాలు

- ఘనంగా చోడవరం, ఉండూరు త్రీ మెన్ కమిటీలు ప్రమాణ స్వీకారం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం.





**రామచంద్రపురం,జూలై 17 (వార్తాప్రభ) :** అన్నదాత లకు అండగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు నిలుస్తాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. గురువారం చోడవరం, ఉండూరు సహకార పరపతి సంఘాలకు (పిఎసిఎస్) ఎన్నికైన నూతన పాలక కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ (త్రీ మెన్ కమిటీ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పి ఎ సి ఎస్ లు రైతులకు అందుబాటులో లేకుండా మరుగున పడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ. 48వేల 402 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆర్థిక పరిపుష్టికి పిఎసిఎస్ లు దోహదపడతాయన టంలో సందేహం లేదన్నారు. దేశానికి వెన్నెముక ఐన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో త్వరలో నేరుగా సొమ్ము జమ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని పతనం చేశారని విమర్శించారు. పి ఎ సి ఎస్ ల మెరుగైన పనితీరుతో అన్నదాతలకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన ఉండూరు, చోడవరం త్రీ మెన్ కమిటీ కార్యవర్గాన్ని వాసంశెట్టి సత్యం గారు ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు అందుబాటులో ఉంటూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఆర్డీవో మాధురి



**తిరువూరు,జూలై 17 (వార్తాప్రభ) :** తిరువూరు మండలము చింతల పాడు గ్రామములోనీ శ్రీ ఆంజనేయ మేన్యూస్ అండ్ జనరల్ మర్చంట్ ను కె. మాధురి, రెవెన్యూ డివిజనల్ అధికారి, తిరువూరు వారు మం డల వ్యవసాయ అధికారి వారితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు దాచి పెట్టి వారు అడిగిన స్టాక్ లేదని చెబితే కఠిన చర్యలు తప్పవు ఎమ్మార్పీ రేట్ కి ఎరువులు విక్రయాలు జరగాలి ప్రతిరోజు స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలి ధరల పట్టిక తప్పనిసరిగా ఉండాలి అని ఆర్డిఓ హెచ్చరించారు

# మామయ్య నాకు తమ్ముడికి తల్లికి వందనం డబ్బులు వచ్చాయి



**విస్సన్నపేట,జూలై 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు - డోర్ టు డోర్ కార్యక్రమములో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. డోర్ టు డోర్ వెళ్లి అవ్వ తాతలను అక్కచెల్లెమ్మలను విద్యార్థిని విద్యార్థులను ఆప్యాయత ప్రేమ అనురాగాలతో ఎమ్మెల్యే పలకరించారు. తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని విద్యార్థినిని అడుగగా తనకు తమ్ముడికి ఇద్దరికీ డబ్బులు వచ్చాయి మామయ్య అని ఆ చిన్నారి సమాధాన ఇవ్వడం జరిగింది.సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేపట్టిన పనులను అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు వివరిస్తూ మున్ముందు చేపట్టబోయే కార్యక్రమాల గురించి కూడా ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రన్న ఆదేశాలతో గత ప్రభుత్వంలో ఇచ్చిన 3000 పింఛనుకు బదులు వితంతు వృద్ధాప్య చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితుల 4వేల రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్ అందించడాన్ని తెలియజేశారు. డొంక పోరంబోకు భూములలో నివాసముం టున్న పేదలకు మూడు సెంట్లు స్థలం వరకు పట్టా ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం తరపున శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. విస్సన్నపేట మండలం టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, కనకదుర్గమ్మ ఆలయ డైరెక్టర్ ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు, నరసాపురం సూర్య లక్ష్మీనారాయణ దేవాలయ చైర్మన్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల నాగమణి ,మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి, విసన్నపేట పట్టణ టిడిపి అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్ సీనియర్ టిడిపి నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడులో రేషన్ షాపు డీలర్ మృతి..



**నూజివీడు,జూలై 17 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలో గురువారం విషాదం చోటు చేసుకుంది. రేషన్ షాపు నిర్వాహకుడు పేర్ల బాలవెంకట రవికుమార్ అకాల మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులు, రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు విషాదంలో మునిగారు. బాలవెంకట రవికుమార్ గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. నూజివీడు రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు ఆయన మృతికి సంతాపం తెలియజేశారు. ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని నూజివీడు రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు కోరారు. గురువారం సాయంత్రం రవికుమార్ అంత్యక్రియలు ఆయన కుటుంబ సభ్యులు సమక్షంలో జరిగాయి.

# బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయం

## చైల్డ్ ప్రొటెక్షన్ ఫోరం మండల అధ్యక్షుడుగా సేను రాజేష్ నియామకం



**దంతాలపల్లి ,జూలై 17 (వార్తా ప్రభ):** దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డోనికన కుమారస్వామి ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ మండల అధ్యక్షునిగా సేను రాజేష్ నియామకం చేస్తున్నట్లు ప్రకటించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాలలు ఎదిగే వయసులో తల్లి దండ్రులు గాని,కుటుంబ సభ్యులు గాని,తోటి మిత్రులు, సహచరులు గాని,పరిసర సమాజ సభ్యులు ఎంతో సంయమనంతో, క్రమశిక్షణతో, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పిల్లలు తమ చుట్టు ప్రక్కల నెలకొన్న వాతావరణాన్ని, పరిస్థితులను, సంఘటనలను, చర్యలను పరిశీలిస్తూ అనుకరిస్తూ, అనుసరిస్తూ పెరుగుతాయని,అలాంటి సమయాల్లో, సందర్భాల్లో వారు దృఢమైన మనస్తత్వంతో ఉన్నతమైన ఆలోచనలతో గొప్ప వ్యక్తిత్వం గల బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని,అందుకు మనమందరం మన వంతుగా పూర్తి సహాయ సహకారాలను చిత్తశుద్ధితో అందించాలని ఆయన కోరారు.పోలీసు స్టేషన్ శాఖ సాయి కృష్ణ,శ్రీనివాస్, విద్యార్థి,నిరుద్యోగ జేఏసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ స్టేట్ లీడర్ మాట్లాడుతూ బాలల హక్కులు పరిరక్షణ కోసం ఫోరంకు మా తరఫున పూర్తి సహకారం ఉంటుందని, బాలబాలికలపై అక్రమంగా, అనైతికంగా ఎలాంటి దుర్చర్యలు, దుర్ఘటనలు, అకృత్యాలు జరిగినా అందుకు బాధ్యులైన వారు ఎంతటివారైనా కఠినంగా వ్యవహరించి, తగిన శిక్ష పడేటట్లు చూడాల్సివస్తుందని, కాబట్టి అలాంటి ఆలోచనలు చేసేవారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసలుకోవాలని హెచ్చరించారు.చట్ట ప్రకారం 18సం.ల లోపు పిల్లలందరూ బాలలేనని, భారత రాజ్యాంగం ఆ బాలలకు కూడా ఎన్నో హక్కులను కల్పించిందని, వాటిని అతిక్రమించిన వారందరూ శిక్షార్హులేనని డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి అన్నారు.14సం.ల లోపు పిల్లలందరూ స్కూల్లల్లో చదువుకుంటూ ఉండాలని అలా కాకుండా వేరే ఎక్కడో ఒకచోట ఏదో ఒక పని చేసుకుంటూ ఉండకూడదని ఆయన చెప్పారు. అలాంటి పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే, పనిలో పెట్టుకున్న వారితో పాటుగా పెట్టించిన వారు కూడా శిక్షార్హులేనని అన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి,ఆర్ఐ రాజు,మార్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి(కామాక్షి) కురుమారి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.

## మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్.





**జవహర్ నగర్, యాప్రాల్, జూలై 17: (వార్తా ప్రభ)**దేవి (కామాక్షి) కురుమారి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం యాప్రాల్ పరిధిలోని అమ్ముగూడా అమ్ము బజార్లో శ్రీ దేవి అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ భక్తి మార్గంతోనే శాంతియుత వాతావరణం కలుగుతుందని దేవి కురుమారి అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు. తమిళ మాసమైన ఆదిమాసం పురస్కరించుకొని (ఆషాడ మాసం మొదలు) శ్రీ శుక్ల పూజారి ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు సంగోజి పరమేష్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారి మొదటి తమిళ మాసమైన ఆషాడ మాస పూజలు వైభవంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొనడం శుభ ఆనందదాయకమని తెలిపారు. ఈరోజు నుండి నెలరోజుల వరకు తమిళ్ అందరూ అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో కొలుచుకుంటారని పరమేష్ కుమార్ అన్నారు. అమ్ము గూడ యాప్రాలకు 27 లక్షల రూపాయలు గ్రేవీ యార్డుకు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో 314 కోట్ల రూపాయలతో అమ్ముగూడ యాప్రాల్ గ్రేవ్ యార్డులను నవీకరించుతున్నామని తెలిపారు. ఇన్ని వసతులు కల్పించినందుకు నిధులు కేటాయించినందుకు పార్లమెంటు సభ్యులకు తమిళ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి శుక్ల మహేష్, సంగోజి పరమేష్ కుమార్, ఓం ప్రకాష్ ,శ్రీధర్, శివకుమార్, జయసింహ, మనోజ్ ,విశాల్, భీమ్, రామన్, శేఖర్ ,విజయ్ కుమార్, అనిల్ కుమార్ ,విష్ణు, నితిన్ స్వామి, శ్రవణ్ కుమార్ ,కార్తికేయన్ ,మహిళా భక్తులు వరలక్ష్మి, బాలమణి, షణ్ముఖ నందన్ ,దీన్ దయాల్, రంజిత ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండూరు సీఐ దేవయ్య ఆత్మీయ సన్మానం

**బెల్లంపల్లి జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాండూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా ఎన్ దేవయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిశుభాకాంక్షలు తెలియజేసిన తాండూర్ సిపిఐ సమితి మండల కార్యదర్శి సాలిగామసంతోష్,మాజీ ఎంపిపి కామెర మల్లయ్య, మాదారం టౌన్షిప్ శాఖ కార్యదర్శి పట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# చేసింది కబ్జా... చేస్తుంది అక్రమ భారీ నిర్మాణం

● ఆపై మాజీ సీఎం దివంగత రోశయ్య బంధువు అంటూ బెదిరింపులు చేస్తున్న మహిళ





**కూకట్ పల్లి, జూలై 17(వార్తాప్రభ):**చేసింది కబ్జా...! చేస్తుంది అక్రమ నిర్మాణం.... ఆపై దివంగత నేత మాజీ సీఎం రోశయ్య బంధువు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న మహిళ. ఈ క్రమములో బాధితులు మీడియా ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. గురువారం ఎల్లమ్మబండలో బాధితుడైన స్థల యజమాని ఖాజా షుజాఉద్దీన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 57 లో తమ కుటుంబానికి చెందిన స్థలంలో రేణిగుంట్ల శ్రీదేవి అనే మహిళ, స్థలాన్ని ఆక్రమించి ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నదని తెలిపారు. ఆమెకు చెందిన నిర్మాణం అనుమతులు,ఆమె స్థల పత్రాలు అన్ని కూడా శంషిగూడ సర్వే నంబర్ 32లో ఉన్న, ఆమె మా పై, ఆమె చేపడుతున్న నిర్మాణం పై సంబధిత అధికారులకి కలిసి ఫిర్యాదు చేసిన, అధికారులు ఎవరూ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారు. రేణుగుంట్ల శ్రీదేవి తాను మాజీ ముఖ్యమంత్రి దివంతగత నేత రోశయ్య కుటుంబ సభ్యురాలినని, తమను, అధికారులను బెదిరింపులకు గురి చేస్తుందని అన్నారు. శ్రీదేవి చేపడుతున్న నిర్మాణం పై అనుమతులలో,ఆమె స్థల సంబధిత పత్రాలలో, వారికి చెందిన స్థలం సర్వే నం 32లో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తున్న, ఆమె మాత్రం సర్వే నంబర్ 57లోని తమ స్థలంలో నిర్మాణం చేస్తున్నదని, శ్రీదేవి చూపెడుతున్న పత్రాలలో ఆమె స్థలం సరిహద్దు తూర్పు భాగంలో సర్వే నంబర్ 29 చూపెడుతుండగా, రెవెన్యూ రికార్డ్స్ లలో సర్వే నంబర్ 29 సరిహద్దులు పడమర, దక్షిణంలో సర్వే నంబర్ 57 ఉన్న కూడా అధికారులు గుర్తించటం లేదని, ఆమె పై, ఆమె నిర్మిస్తున్న భవనం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. శ్రీదేవి చేపడుతున్న నిర్మాణం సైతం అక్రమ నిర్మాణం అని, ఆమె తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న, జి.హెచ్.యం.సి అధికారులకు ఫిర్యాదు చేసిన, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు వాస్తవాన్ని గ్రహించి కమిటీ న్యాయం చేయాలని మీడియా సమావేశంలో వారు విజ్ఞప్తి చేశారు

# ఘనంగా శేరి సతీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు




**కూకట్ పల్లి, జూలై 17(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గంలో విశ్వాసపాత్ర నాయకుడిగా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ పట్టణ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కె.పి.హెచ్.బి కల్చరల్,వెల్ఫేర్ మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రకటించింది.పార్టీ మారని నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావం, అనుభవంతో కూడిన నాయకత్వంతో ప్రజల మన్ననలు పొందిన సతీష్ రెడ్డి జన హృదయనేత పి.జె.ఆర్ శిష్యరికాన్ని గుర్తుచేసేలా 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ప్రజల కోసం పని చేస్తున్నారు. వారి జన్మదిన సందర్భంగా జులై 18న, శుక్రవారం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అందులో భాగంగా ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 02:00 గంటల వరకు స్థలం టెంపుల్ బస్సు స్టాప్, కూకట్ పల్లి ప్రముఖ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్,మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం, పుట్టిన రోజు సందర్భంగా ప్రజల సేవకు అంకితంగా ఈ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా హాజరై సతీష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపాలని నిర్వాహకులు కోరారు.సేవే మంత్రంగా.. పుట్టినరోజును సేవా దినంగా మార్చుకుంటున్న ఆయన జీవనదృష్టి ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.ప్రజా నాయకుడి జన్మదినం ప్రజలకోసం మళ్ళీ ఒక రోజుసుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీ మారని వ్యక్తి గా,నమ్మకంగా నిలిచిన సతీష్ రెడ్డి జన్మదినాన్ని రాజకీయ సంఘటనగా కాకుండా, ప్రజల జీవనోన్నతికి తోడ్పడే సేవా

# కలిసి ముందుకెళ్దాం.. నిస్వార్థంగా ప్రజాసేవ చేద్దాం

● కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు ● ప్రశాంతంగా ప్రారంభమై... స్వల్ప వాదనలతో ముగిసిన కొండపల్లి కౌన్సిలింగ్ మొదటి సమావేశం ● ఎజెండాలో అంశాలపై చర్చించాలని కోరిన ప్రతిపక్ష కౌన్సిలర్ లు ● తిరస్కరించిన తగిలిన చైర్మన్, వైస్ చైర్మన్లు ● రూ.5.92 కోట్ల అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన మెజార్టీ సభ్యులు







**ఇబ్రహీంపట్నం, జూలై 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా ప్రారంభమై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాదనలతో ముగిసింది. కొండపల్లి కౌన్సిల్ సాధారణ ప్రప్రథమ సమావేశం మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అధ్యక్షతన గురువారం కౌన్సిల్ హాల్ లో జరిగింది. మున్సిపల్ ఎన్నికలు జరిగిన మూడున్నరేళ్ల తరువాత ఏర్పడిన.. కౌన్సిల్ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత సంతరించింది. ప్రప్రథమ సమావేశానికి 20 మంది సభ్యులు ఉన్న టీడీపీ నుంచి ఇద్దరు, తొమ్మిది మంది సభ్యులున్న వైసీపీ నుంచి ఇద్దరు సభ్యులు డుమ్మా కొట్టారు. మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన సమావేశాన్ని ప్రారంభించి చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబుకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అందరి సహకారంతో చైర్మన్ గా ఎన్నికయ్యానని, ప్రతి ఒక్కరినీ కలుపుకుని వెళ్తానని, సభ్యుల ఆలోచనలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటానని చెప్పారు. సమన్వయంతో.. నిస్వార్థంగా ప్రజా సేవ చేద్దామని సూచించారు. కొద్దిసేపు చీకట్లోనే సమావేశం కొనసాగింది. అనంతరం చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఏజెండాపై సభ్యులకు క్లుప్తంగా వివరించారు. దీనిపై వైసీపీ కౌన్సిలర్లు గుంజ శ్రీనివాసు, మొగిలి దయాసాగర్ లు ఎజెండాలోని పలు అంశాలపై చర్చ జరుపుతారా? లేదా? అని ప్రశ్నించారు. అత్యవసరంగా ఇచ్చిన టేబుల్ ఎజెండాలోని అంశాలపై చర్చించాలని గుంజ శ్రీనివాసు కోరారు. పలు అంశాలపై ఆయన మాట్లాడుతుండగా చైర్మన్ చిట్టిబాబు,వైస్ చైర్ పర్సన్ కరిమికొండ శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు అడ్డుతగిలారు. గుంజ శ్రీనివాసు, వైస్ చైర్మన్ల మధ్య స్వల్ప వాదన జరిగింది. టేబుల్ ఎజెండాలో పొందుపరిచిన రూ.5.57 కోట్ల పనులపై చర్చ జరపాలని వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టగా చైర్మన్ చిట్టిబాబు ఎజెండాపై చర్చి జరపాలా? వద్దా? అని సభ్యుల అభిప్రాయాన్ని కోరారు. అందుకు 19 మంది కౌన్సిలర్లు ఎజెండాను ఆమోదించామని,చర్చ అవసరం లేదని చేతులెత్తారు.

**ఇబ్రహీంపట్నం నుంచి ర్యాలీ** కౌన్సిల్ సమావేశానికి ముందు ఇబ్రహీంపట్నం నుంచి కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వరకు చైర్మన్ చిట్టిబాబు టీడీపీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రింగ్ సెంటర్ లో ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కొద్దిదూరం కొనసాగారు. ఎమ్మెల్యే వసంత, చైర్మన్ చిట్టిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్యలను పార్టీ శ్రేణులు భారీ గజమాలతో సత్కరించారు. ర్యాలీకి ఇబ్రహీంపట్నం కొండపల్లి నుంచి టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బాణసంచా కాల్చి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ర్యాలీ మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న అనంతరం కౌన్సిల్ హాల్ ను, చైర్మన్ ఛాంబర్ ను చైర్మన్ చిట్టిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ప్రారంభించారు. అనంతరం చైర్మన్ ను పలువురు దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు. సమావేశం అనంతరం చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావులను టీడీపీ అభిమానులు, నాయకులు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఎస్.ఆర్.హెచ్. సెలూన్ షాప్ ప్రారంభించిన మంత్రి కోమటి రెడ్డి



**శేరిలింగంపల్లి,జులై 17 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని క్రాంతి వనం కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఆర్.హెచ్ సెలూన్ షాప్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించగా ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి లు ,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ లు అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ హెచ్ సెలూన్ షాప్ అధినేత రమేష్,నాయకులు తిరుపతి,శ్రీనివాస్ చౌదరి,శశాంక్,రజినీకాంత్ రెడ్డి,ఎల్లం నాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభం





**కూకట్ పల్లి, జూలై 17(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం సంగీత్ నగర్ దాతలు దివంగత మాధవరం సుదర్శన్ రావు జ్ఞాపకార్థం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి ఆలయం సింహ ద్వారం నిర్మించారు. గురువారం మాధవరం అభిలాష్ రావు పాల్గొని నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ అధ్యక్షులు కొమ్ము రాజు, రాజ్ కుమార్, శివశంకర్, చావ రవి, దేవేందర్, నారాయణ, చందు కిష్టయ్య, గోవిందు, శంకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

● యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎంఈఓ కార్యాలయం మొదట విద్యార్థి సంఘాల ధర్నా
● తెలంగాణ విద్యార్థి ఉద్యోగ జెఎసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ ● తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్



**దంతాలపల్లి జూలై 17 (వార్తా ప్రభ)** సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని దంతాలపల్లి ఎంఈఓ కార్యాలయం ముందు విద్యార్థి సంఘాలు ధర్నా చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని కేరళ ఒరిస్సా ఉపాధ్యాయులతో విద్యాబోధన చేపిస్తూ, ఫైర్ సేఫ్టీ లేకుండా బస్సులకు ఫిట్నెస్ లేకుండా పాఠ్య పుస్తకాలు యూనిఫాం టైబెల్టు లు ఇదేచ్ఛగా పాఠశాలలోనే అమ్ముతూ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ల పేరుతోఅధిక ఫీజుల వసూలు చేస్తున్న సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు గత పది రోజుల క్రితం ఎంఈఓ గారికి వినతిపత్రం ఇచ్చినప్పటికీ దర్యాప్తు చేసి ఇప్పటివరకు పాఠశాలపై చర్య తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు జిల్లా విద్యాశాఖ అధికారి ఎంఈఓ జాప్టన్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇకనైనా స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే దర్శనవారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సునీల్ ప్రవీణ్ వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్ కార్యాలయాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యాదగిరిగుట్ట పట్టణంలో , ఆలేరు పట్టనంలో వార్డు ఆఫీసర్ కార్యాలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య.యాదగిరిగుట్ట పట్టణంలో మొదటి వార్డు ఆఫీసర్ కార్యాలయం , ఆలేరు పట్టణంలోని బహదూర్ పేట ఆరవ వార్డు లో వార్డు ఆఫీసర్ కార్యలయాన్ని ప్రారంభించారు

# ఎడిటోరియల్

## పోలవరంతో రాజీ.. బనకచర్ల పేచీ ఏమిటిది ?

ఏపీలో పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ ని చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పాలని చూస్తోంది ఈ విషయంలో తెలంగాణా అభ్యంతరాలను సైతం తోసిపుచ్చాలని వారితో సర్దుబాటు చేసుకుని అయినా ఈ ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించాలని చూస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అయిన రేవంత్ రెడ్డి చంద్రబాబు ఢిల్లీలో ప్రత్యేకంగా సమావేశం అయిన రోజునే ఏపీ నుంచి మాజీ సీఎం జగన్ బనకచర్ల ప్రాజెక్ట్ మీద సంచలన వ్యాఖ్యలు చేశారు.మిగులు జలాలే గోదావరి బేసిన్ లో లేని పరిస్థితులు ఉంటాయని ఈ నేపథ్యంలో 81 వేల కోట్ల రూపాయలతో బనకచర్ల ప్రాజెక్ట్ చేపట్టాలనుకోవడం వృధా అన్నారు గోదావరికి అతి పెద్ద ఉప నదిగా ప్రాణహిత ఉందని, ప్రాణహిత వల్లనే గోదావరికి ఏటేటా వరదలు వస్తాయని జగన్ గుర్తు చేశారు. అయితే ప్రాణహితతో పాటు ఇంద్రావతి ప్రాజెక్ట్ ని కలుపుకుని ఒక జాతీయ ప్రాజెక్ట్ గా చేపట్టడానికి చత్తీస్ ఘడ్ ప్రభుత్వానికి కేంద్రం యాభై వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని జగన్ అంటున్నారు.ఈ ప్రాజెక్ట్ కనుక పూర్తి అయితే పోలవరం వద్ద దిగువకు గూడవల్లి వద్ద గోదావరి మిగులు జలాలు దక్కకుండా చేస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో పోలవరం దారి మళ్ళింపు కోసం ఎవైనా మిగులు జలాలు అందుబాటులో ఉంటాయా అన్నది ఆందోళన కలిగించే విషయంగా జగన్ చెబుతున్నారు.ఈ నేపథ్యంలో మిగులు జలాలు లేకుండా వరద జలాలు రాకుండా వాటిని నమ్ముకుని కొత్త ప్రాజెక్టులు చేపడితే ఉపయోగం ఏముందని జగన్ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజీ పడ్డారని జగన్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ మొదట అనుకున్న దాని ప్రకారం చూస్తే 45.72 మీటర్లు అయితే దానిని 41.15 మీటర్ల ఎత్తుకు తగ్గించేసారని ఆ విధంగా ఎత్తు విషయంలో బాబు రాజీపడ్డారని విమర్శలు చేశారుదీని వల్ల పోలవరం ప్రాజెక్ట్ లో తగినన్ని నీళ్ళు నిలువ చేయలేరని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో పోలవరం నుంచి నీటిని ఇతర ప్రాంతాలకు మళ్ళించడం ఎలా సాధ్యమో చెప్పాలని ఆయన చంద్రబాబుని డిమాండ్ చేశారు.పోలవరం ప్యాకేజికి పునరావాసానికి 15 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని వాటిని నిధుల రూపంలో ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించకుండా ఉంటే ఏపీ ప్రభుత్వం ఆ మేరకు నిధులు సమకూర్చుకోవాలని జగన్ సూచించారు. అపుడే ఎత్తు తగ్గించకుండా పోలవరం ప్రాజెక్ట్ ని అనుకున్నది అనుకున్న విధంగా పూర్తి చేయగలుగుతామని ఆయన అన్నారు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్ట్ పూర్తి నిల్వ సామర్థ్యం ఏమిటో తెలుసుకోకుండా బనకచర్ల ప్రాజెక్ట్ అని తొందరపడడం వల్ల ఆర్థికంగా నష్టం తప్ప మరేమీ ఉండదని జగన్ అంటున్నారు.కేవలం వరద జలాల కోసం ప్రాజెక్ట్ అంటున్నారని ఆ నీరే భవిష్యత్తులో లేదు రాదు అని పరిణామాలు సూచిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ విషయంలో ఆలోచించాలని ఆయన కోరారు. మొత్తానికి జగన్ పోలవరం బనకచర్ల ప్రాజెక్టుల విషయంలో కీలక వ్యాఖ్యలే చేశారు.

## ఇగ్నో ప్రవేశాలకు గడువు పొడిగింపు

**విజయవాడ పశ్చిమ జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం జులై 2025 సెషన్ కు ఆన్ లైన్ ద్వారాపోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిప్లమా మరియు సర్టిఫికేట్ ప్రోగ్రాంలకు దరఖాస్తుల స్వీకరణ జులై 31వ తేదీవరకు పొడిగించినట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత గురువారంపత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.పీ.జి రెండవ సంవత్సరం , డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం చదివే విద్యార్థులు కూడారీరిజిస్ట్రేషన్ ఫీజును ఆన్ లైన్ ద్వారా జులై 31వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు.ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయకేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియచేసారు.

## బిఎల్ఓ లకు శిక్షణా తరగతుల కార్యక్రమం



**చేజర్ల జూలై 17 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని చేజర్ల తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు బి.మురళి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గం బూత్ లెవెల్ 115 పరిధిలో బాగంగా గురువారం చేజర్ల మండలంలో ఉన్న బిఎల్వో లకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా స్థానిక తహసీల్దారు మాట్లాడుతూ ప్రతి బిఎల్ఓ వారి విధుల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఓటరుకు ఏ విధంగా సహాయం చేయగలరో ఆ విధంగా ప్రతి ఓటరు వారి బూత్ లోని ఓటరు లిస్టులో నమోదయ్యే విధంగా చూసుకోవాలని అలాగే మరణించిన ఓట్లు గాని శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిపోయిన వారిని గుర్తించాలని పేర్కొన్నారు. 100 శాతం పని పూర్తి చేయాలని పేర్కొంటూ ఎన్నికల ఓటర్ లిస్టు తయారు చేయాలని బియల్ఓ లకు శిక్షణ ఇవ్వడం జరిగినది.

## ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన నలుగురు అరెస్ట్

**జరుగుమల్లి: జూలై 17 (వార్తాప్రభ)**జరుగుమల్లి గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని నకిలీ రిజిస్టర్ చేయించుకున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 286 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు నిందితులు ఒక నకిలీ రబ్బర్ స్టాంపు కూడా తయారు చేసుకుని వాటి ద్వారా నక్కిలి పత్రాలు సృష్టించినట్లుగా పోలీసులు విచారణలో గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు పోలీసులు మీడియాకు గురువారం వెల్లడించారు.

## "20న యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై వైద్యులకు సదస్సు"




**గుంటూరు టౌన్ జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మనదేశంలో విచక్షణారహితంగా యాంటీ బయోటిక్స్ వాడకం పెరిగిపోయిందని ,దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏ.ఎం.ఆర్) ప్రమాదకర ప్రజారోగ్య సమస్యగా పరిణమిస్తున్న నేపథ్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ )జాతీయస్థాయిలో యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ పై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఐ ఎమ్ ఏ రాష్ట్ర అధ్యక్షులు డి నందకిషోర్ అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ఐఎంఏ, క్లినికల్ ఇన్ఫెక్షవస్ డిసీజెస్ సొసైటీ (సి.ఐ.డి.ఎస్ )సంయుక్తంగా ఈనెల 20వ తేదీ ఆదివారం గుంటూరు వైద్య కళాశాలలోని జింఖానా ఆడిటోరియంలో ఒకరోజు పూర్తిగా వైద్యులకునిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సిఎంఈ) నిర్వహిస్తున్నట్టు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి .నందకిషోర్, గురువారం గుంటూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. వైద్యులందరూ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ పై దృష్టి సారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు .విలేకరుల సమావేశంలో పాల్గొన్న సీఎంఈ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం. నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ 20వ తేదీ ఉదయం సీఎంఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య ,ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభిస్తారన్నారు .ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి .శ్రీహరి రావు, అపోలో హాస్పిటల్స్ ఇన్ఫెక్షవస్ డిసీజెస్ విభాగం అధిపతి, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ సునీత నర్రెడ్డి ,ఐఎంఏ ,ఏ.పీ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) కమిటీ చైర్మన్ డాక్టర్ పి .ఎస్ .శర్మ, గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వి.సుందరాచారి పాల్గొంటారన్నారు. వైద్యులు అధిక సంఖ్యలో ఈ సీఎం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని డాక్టర్ నాగేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖ ఫిజీషియన్ ,సి ఐ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, సి. ఎం.ఈ ఆర్గనైజింగ్ కమిటీ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె .కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా యాంటీబయాటిక్స్ వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని అయితే వాటిని నిర్ధారించిన అంటువ్యాధులకు ,సరైన యాంటీబయాటిక్స్ ను ,తగిన మోతాదులోవాడకపోవడం, వైద్యులు సూచించినన్ని రోజులు వాడకపోవడం వల్ల పారాసైటిక్ ,బ్యాక్టీరియా, ఫంగల్ ,వైరల్ అంటు వ్యాధుల సూక్ష్మజీవులు ,ఆ మందులకు రోగనిరోధకతను పెంపొందించుకొని యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కు కారణమవుతున్నాయన్నారు. ప్రజలు కొందరు ...వైద్య నిపుణులను సంప్రదించకుండా, శాస్త్రీయ అవగాహన లేని నకిలీ వైద్యులు(క్వాక్స్),మెడికల్ షాపులవారు ,ఎవరో వాడితే తగ్గిందని మరొకరు వాడటం, అది కూడా పూర్తి మోతాదులో వాడాల్సినంతకాలం వాడకపోవడం వల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ సమస్య తీవ్ర ప్రమాదకారిగా పరిణమిస్తోందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రస్తుతం లభ్యమవుతున్న యాంటీబయోటిక్స్ అన్నీపనిచేయక ,అంటూ వ్యాధులు వల్ల అధిక సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో అటు ప్రజల్ని, ఇటువైద్యుల్ని అప్రమత్తం చేయాలనే లక్ష్యంతోనే ఈ సీఎం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై వివిధ అంశాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో నిపుణులైన డాక్టర్ సునీత నర్రెడ్డి, డాక్టర్ విష్ణు రావు ,డాక్టర్ సుమిత్ రాయ్, డాక్టర్ లక్ష్మీ వేము, డాక్టర్ విజయ్ ఎలదండి,డాక్టర్ అనూప్ వారియర్ ,డాక్టర్ హరిప్రియారెడ్డి తదితరులు ప్రసంగిస్తారన్నారు. విలేకరుల సమావేశంలో ఐఎంఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డాక్టర్ టి సేవకుమార్, ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వై. సుబ్బారాయుడు, ఉపాధ్యక్షులు డాక్టర్ డి. అమరలింగేశ్వర రావు, కార్యదర్శి డాక్టర్ బి .సాయికృష్ణ, సి.ఐ.డి.ఎస్ కోశాధికారి డాక్టర్ నీరేన్ తదితరులు పాల్గొన్నారు .

## నేడు జరిగే జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొనండి.

**మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోండి**





**విజయవాడ పశ్చిమ జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత ఆధ్వర్యంలో శుక్రవారం మొగల్రాజపురం సిద్ధార్థ కాలేజీలో జరిగే జాబ్ మేళా కార్యక్రమంలో యువత పాల్గొని భవిష్యత్తుకు బంగారు బాట కోసం జయప్రదం చేయాల్సిందిగా కోరుచూ కేబీఎన్ కాలేజీ మరియు పొట్టి శ్రీరాములు కాలేజీ వద్ద కరపత్రాలను పంచుతూ విద్యార్థులు కోరారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్ మాధవ మాట్లాడుతూ మొగల్రాజపురం సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజ్ నందు మెగా జాబ్ మేళాలను కేసినేనిఫౌండేషన్ , ఏ పి ఎస్ ఎస్ డి సి వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని యువతకి ఎప్పుడూ అండగా ఉంటారని ఆర్ మాధవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటకు, యువగళం యువ సారథి విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ విద్యార్థులకు యువతీ యువకులకు 20 లక్షలు ఉద్యోగాలకు కృషి చేస్తున్నారన్నారు.50వ డివిజన్ సీనియర్ నాయకులు కొప్పుల గంగాధర్రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్యులుఎన్నో సంక్షేమాలు చేస్తున్నారని యువతీ యువకులకు బంగారు బాట భవిష్యత్తు వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ ప్రధాన కార్యదర్శి బెవర రవికుమార్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దనేకుల హరికృష్ణ తెలుగు యువత నాయకులు నాగోతి వెంకటేష్, వెంకట్ రాజు మోడీ, సందక వెంకట్రావు, గుట్కా మస్తాన్, తమ్మినే నరేష్, పోతిన గణేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**నిరుద్యోగ యువత రెజ్యూమ్ తో మీ సచివాలయంలో నమోదు చేసుకోండి...చేజర్ల తహశీల్దారు బి.మురళి**



**చేజర్ల జూలై 17 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మరియు డిఆర్డిఓ మాజీ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సలహాదారు జి.సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారిచే మెగా జాబ్ మేళా ఆగస్టున 1వ , 2వ తేదీల్లో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నిర్వహించునని చేజర్ల మండల తహశీల్దారు బి. మురళి ఓ ప్రకటనలో తెలిపారు.అలాగే మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఐటిఐ డిగ్రీ ఇంజనీరింగ్ ఉత్తీర్ణత కలిగిన వారు అనుభవం కలిగి ప్రస్తుతం ఖాళీగా ఉన్నవారు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగప రుచుకోవాలని వారు కోరారు. అలాగే ఈ జాబ్ మేళా నందు ప్రముఖ కంపెనీలు ఐటీ మెకానికల్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.నిర్ణీత నమూనాల రూపొందించిన సంబంధిత సచివాలయం పంచాయతీ సెక్రటరీ గ్రామ రెవెన్యూ అధికారి ఇతర సచివాల సిబ్బంది వద్ద మీ పేరును నమోదు చేసుకోవాల్సిందిగా వారు పేర్కొన్నారు.మండలం లోని అన్ని సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది విస్తృత ప్రచారం చేసి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత వివరములు సేకరించి ఎక్కువ సంఖ్యలో నిరుద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొనేలా అవగాహన కల్పించాలని వారు ఆదేశించారు.

## కొండపల్లి బొమ్మలకు అంతర్జాతీయ గుర్తింపు

**బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంశీకృష్ణ**



**ఇబ్రహీంపట్నం, జులై 17(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బొమ్మల తయారీ కేంద్రాలను గురువారం నాడు భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణ స్థానిక బిజెపి నాయకులతో కలసి సందర్శించారు.ఈ సం హస్తకళాకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ హస్తకళాకారుల సమస్యలు తెలుసుకునేందుకే మరియు బొమ్మలు కొనుగోలు చేసేందుకు కొండపల్లి రావడం సంతోషకరమై అన్నారు. హస్తకళాకారుల ప్రతి సమస్యలను ప్రభుత్వం తీర్చేందుకు సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. కొండపల్లిని టూరిజం హబ్ గా మార్చి , అంతర్జాతీయ మార్కెట్ పెరిగేలా చేసి బొమ్మల కొనుగోలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి , శివకృష్ణారెడ్డి, %దీజీవీ% జిల్లా కార్యదర్శిఆళ్లకుంట.చిట్టిబాబు , కొండపల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి , ప్రధాన కార్యదర్శులు భవాని , యుగంధర్ , కోశాధికారి నాగమణి , సోషల్ మీడియా కన్వీనర్ స్వాతి , మరియు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయప్రద ఫౌండేషన్ సేవా కార్యక్రమం - ఉచిత కంటి పరీక్షలు, కళ్లజోడుల పంపిణీ




**జగ్గయ్యపేట జులై 17 (వార్తప్రభ)**తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో, జయప్రద ఫౌండేషన్ సారథ్యంలో నిరంతరంగా కొనసాగుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా, గతంలో విజయవాడ శంకర్ నేత్రాలయం హాస్పిటల్లో కంటి ఆపరేషన్ చేయించుకున్న లబ్దిదారులకు గురువారం తిరిగి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినవి.ఈ సేవా కార్యక్రమంలో బండిపాలెం, గౌరవరం, ముండ్లపాడు, కభంపాడు, గోపీనేనిపాలెం, మల్కాపురం గ్రామాల ప్రజలుకు పరీక్షల అనంతరం అవసరమైన 73 మందికి ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేయడం జరిగింది.మానవతా దృక్పథంతో సేవా మార్గాన్ని అభివృద్ధి చేస్తున్న జయప్రద ఫౌండేషన్ను ప్రజలు హృదయపూర్వకంగా అభినందించారు.

## బొలగాని వెంకటేశ్వర్లు కు గౌరవ డాక్టరేట్ "భారత సేవారత్న నేషనల్ అవార్డు"



**చెరుకుపల్లి మండలం జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వానికి చెందిన నీతి అయోగ్ సంస్థ గుర్తింపు పొందిన అంతర్జాతీయ మనం ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాదులోని త్యాగరాయ గానసభనందు మనం ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ కే చక్రవర్తి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా నందిరాజుతోట కు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ హిందూ ధర్మ సేవా తత్పరులు బొలగాని వెంకటేశ్వర్లు కి "భారత సేవా రత్న నేషనల్ అవార్డు 2025" గౌరవ డాక్టరేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ మూర్తి, గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు. వీరికి శ్రీనివాసుల శ్రీనివాస్ రాయపూడి అంకమ్మ చౌదరి చిల్లా సత్యనారాయణ మోదడుగు సూరిబాబు, బాజీ సత్యేంద్ర కుమార్ జంజనం హేమశంకరరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఇంద్రకీలాద్రి పై ఆషాఢ సారె సమర్పణకు పోటెత్తిన భక్తులు





**విజయవాడ పశ్చిమ జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆషాఢ మాసం సందర్భంగా మహా మండపము ఆరవ అంతస్తు ప్రాంగణము గురువారం మహిళా భక్తులతో కిక్కిరి సింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిట కిటలాడగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అధికారులు తగినంత జాగ్రత్తలు చేపట్టారు.ఆషాఢ సారె సమర్పణకు వేలాదిమంది తరలి వచ్చారు వందలాది భక్తి బృందాలు అమ్మవారి సన్నిధికి తరలి వచ్చారు. మహా మండపము ఆరవ అంతస్తు ప్రాంగణంలో సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసిన కార్యనిర్వాహణాధికారి శీనానాయక్. మహా మండపము ఆరవంతస్తు మరియు దర్శన క్యూలైన్లలో మంచినీటి సౌకర్యం పూర్తిగా అందాలని ఆదేశించిన ఈవో భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనం జరుగాలని, ఉచిత ప్రసాదం పలు చోట్ల ఈ ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా రద్దీ అనూహ్యంగా పెరిగింది.

## ప్రతిభకు పురస్కారం.తొమ్మిదో తరగతి విద్యార్థిని సైకిల్ కానుకగా అందజేత



**విజయవాడ పశ్చిమ జూలై 17(వార్తా ప్రభ ప్రతినిధి)**కళ్ళే లలిత ట్రస్ట్ ప్రతి నెల పేదలకు అన్నసమారాధన చేయడమే కాకుండ, సేవలోను ముందుంటుందని కళ్ళే ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. అజిత్ సింగ్ నగర్ కళ్ళే లలిత వీధిలో స్వర్గీయ కళ్ళే లలిత ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని వర్షిత(హనీ)కి సైకిల్ను ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అందజేశారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత మా కుటుంబం నుండి దూరం అయి 46నెలలు కావస్తున్నప్పటికీ పేదలను ఆదుకోవాలని ఆలోచనతో ప్రతి నెల ఇక్కడ అన్నసమారాధన నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే కరోనా సమయంలో అనేక మంది బాధితులకు అండగా నిలుస్తూ బియ్యం నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు.బుడమేరు వరద సమయంలో అనేకమందికి భోజన సదుపాయాలు కలిగించి, బియ్యం సరుకులు అందజేశామని ఆయన గుర్తు చేశారు.ఎండ, వాన, చలి అనే ఋతువులు లేకుండా నిరంతరం కళ్ళే లలిత వాటర్ కూలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి నిత్యం పేదల దాహార్తిని తీర్చడం జరుగుతుందని అన్నారు.చదువుపై శ్రద్ధ,ప్రతిభ కలిగి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో నా కుమార్తెలు సీతా మహాలక్ష్మి,జయదుర్గా, మేఘవాణిలు పలువురికి ఆర్థిక సహాయం చేస్తూ,మరో ఇద్దరికి సైకిల్ అందజేయడం జరిగిందని అన్నారు.ఎదుట వారికి సహాయ పడాలన్నదే స్వర్గీయ కళ్ళే లలిత యొక్క ముఖ్య ఉద్దేశమని ఆదిశగా ట్రస్ట్ బాటలు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ముప్పూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**మార్కాపురం జూలై 17(వార్తా ప్రభ ప్రతినిధి)**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న 19 మందికి దాదాపు రూ. 3 లక్షలు విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. స్వయంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి సతీమణి చెక్కులను అందజేసి మేలు చేసిన ప్రభుత్వాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

# నున్న కో ఆపరేటివ్ సొసైటీ టర్నోవర్ లక్ష్యం రూ.100 కోట్లు

**నున్న పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్ కలకోటి శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన త్రిసభ్య కమిటీ**



**విజయవాడ పశ్చిమ జూలై 17 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉన్న విజయవాడ రూరల్ మండలం నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) వ్యాపార లావాదేవీలను (టర్నోవర్) రూ.100 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్ కలకోటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న సొసైటీ ప్రస్తుతం రూ.77 కోట్ల టర్నోవర్‌కు చేరుకుందని, దీనిని రూ.100 కోట్లకు పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. ఫలితంగా నున్న సంఘానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సహకారం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి కొత్తగా నియమించబడిన ముగ్గురు సభ్యుల కమిటీ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్, సొసైటీ పర్సన్ ఇన్ ఛార్జ్ (పీఐసీ) భూక్య శ్రీనివాసరావు, సత్యనారాయణపురంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చీఫ్ మేనేజర్ సీవీ శ్రీనివాసరావుతో కలిసి ఈ బాధ్యతలను అప్పగించారు. చైర్‌పర్సన్ కలకోటి శ్రీనివాస రెడ్డి నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ సభ్యులు పామర్తి శ్రీనివాసరావు, గంపా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సొసైటీ చైర్‌పర్సన్ కలకోటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, పాత పెంకుటింట్లో ఉన్న సొసైటీని బహుళ అంతస్తుల భవనానికి మార్చిన పాలకవర్గంలో తాను ఉపాధ్యక్షుడుగా పని చేశానని తెలిపారు. అప్పటి సంఘం అధ్యక్షుడు పోలారెడ్డి సాంబిరెడ్డితో కలసి సొసైటీని లాభాల బాటలోకి తీసుకువెళ్లడటంతోపాటు రైతులకు బహుళ ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టామన్నారు. ఫలితంగానే నేడు సంఘం మంచి లాభాలలో నడుస్తోందన్నారు. ప్రస్తుతం సంఘం ల సుమారు 2,666 మంది సభ్యులుండగా, రూ.40 కోట్లకుపైగా పలు రకాల రుణాలను బట్వాడా చేసినట్లు తెలిపారు. అందులో సుమారు రూ.17 కోట్ల వరకు బంగారు రుణాలు ఉన్నాయన్నారు. అలాగే సంఘానికి రూ.37 కోట్లపైగా పలు రకాల డిపాజిట్లు కూడా ఉన్నట్లు చెప్పారు. త్వరలోనే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసిన సొసైటీని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తామన్నారు. అందులో భాగంగానే వ్యాపార లావాదేవీలను రూ.100 కోట్లకు పెంచాలనే ఆలోచన ఉందన్నారు. ఇప్పటికే తమ సంఘం వాణిజ్య బ్యాంకులతో పోటీగా రైతులకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలతోపాటు పంట రుణాలను కూడా అందజేస్తోందన్నారు. వాణిజ్య బ్యాంకులకు ధీటుగా లాకర్ సౌకర్యం కల్పించామని తెలిపారు. సొసైటీని కంప్యూటరీకరణ చేశామని, బ్యాంకింగ్ లావాదేవీలన్నీ ఇకపై ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రానున్న రోజులలో సొసైటీ రైతులకు అవసరమైన సేవలను అందిస్తుందని, రైతు సమాజానికి సకాలంలో ఆర్థిక సహాయం అందుతుందని శ్రీనివాసరెడ్డి వివరించారు. సొసైటీ మాజీ డైరెక్టర్ గుంకట చిన వెంకటరెడ్డి, భూముల బాలశేఖర్‌రెడ్డి, గుంటక ప్రబాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ, సంఘం మాజీ అధ్యక్షుడు పోలారెడ్డి సాంబిరెడ్డిని త్రిసభ్య కమిటీ ఆదర్శంగా తీసుకుని సంఘాన్ని లాభాల బాటలో పయనింప చేయాలని సూచించారు. అనంతరం నున్న సర్పంచ్ కాటూరి సరళ, పంచాయతీ కార్యదర్శి కోట సురేష్‌బాబు, పలు రాజకీయ పార్టీల నాయకులు నూతన త్రిసభ్య కమిటీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ తాడంకి రమేష్, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి మాదు శివరామప్రసాద్, సీనియర్ నాయుడు, పోలారెడ్డి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం ను ఘనంగా సన్మానించిన బైరెడ్డి, పోక, మట్లే



**కనిగిరి జూలై 17 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం పామూరు పట్టణంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పామూరుకు విచ్చేసిన దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డిని, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, టిఎన్ఎస్ వి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోకనాయుడు, మోపాడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మట్లే రాహుల్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ,శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని అమలు చేసే విధంగా అడుగులు వేస్తుందని మంత్రి ఆనం, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 45 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపధ్యంలో గురువారం 2వ , 4వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 45 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 45 మందిలో 12 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున రూ.1,80,000/-, మిగిలిన 33 మందికి ఒక్కొక్కరికిరూ.10,000 చొప్పున రూ.3,30,000/- మొత్తం 45 మందికి రూ.5,10,000/- జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ద్విచక్ర వాహనాల చోదకులకు తెలిపారు.

## చిలకల్లు గ్రామపంచాయతీ కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు చెల్లించాలి.

**బిసిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ డిమాండ్.**



**జగ్గయ్యపేట జులై 17 (వార్తప్రభ)** మండలంలోని చిల్లకల్లు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 15 మంది కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షుడు ఎన్సిహెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిల్లకల్లు పంచాయతీ కార్మికులు రెండు రోజులుగా చేస్తున్న సమ్మెకు శ్రీనివాస్, డివైఎఫ్ఐ జగ్గయ్యపేట మండల నాయకులు దంతాల నరేంద్ర, సిఐటియు జిల్లా నాయకులు బి.రాము మద్దతు తెలిపారు. 7 మాసాలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధికారులు పంచాయతీలో ఆదాయం లేదని, ఆదాయం వచ్చే ప్రాంతాలు జగ్గయ్యపేట మున్సిపాలిటీలో కలిపారని, ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ చెల్లించడం లేదని దాంతో వేతనాలు ఇవ్వలేకపోతున్నామని పేర్కొనడం సరైనది కాదన్నారు. వేతనాలబకాయిలు ఉండటంతో కార్మికుల అర్ధాకలితో బతుకుతున్నారని తెలిపారు. జగ్గయ్యపేట శాసనసభ్యులకు కార్మికులు తమ సమస్యలు విన్నవించారని తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి పంచాయతీకి రావాల్సిన స్టాంప్ డ్యూటీ తదితర డబ్బు చెల్లించాలని చూడాలని శ్రీనివాస్ కోరారు. గత్యంతరం లేని పరిస్థితిలో కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తాళ్లూరి నాగలక్ష్మి, బత్తుల లక్ష్మి, బత్తుల నర్సమ్మ, గుంజ మైసమ్మ, రూపన కుమారి, పి విశ్రాంతమ్మ, రూపన కృష్ణ, రూపన పుల్లయ్య, కారపాటి వెంకటరత్నం, మాడుగుల చినవెంకయ్య, పి.ముత్తయ్య, ఆశావర్కర్ల యూనియన్ నాయకులు కె అరుణకుమారి, పి వరలక్ష్మి కార్మికులకు మద్దతు తెలిపారు.

# కృష్ణా జిల్లాలో ఉన్న సైకోలు పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ, జోగి రమేష్ లు

**ఈ సైకోలతో మరో సైకో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిస్తున్నాడు**




**విజయవాడ పశ్చిమ జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లాలో ఉన్న సైకోలతో మరో సైకో జగన్మోహన్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడిస్తున్నాడని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తీవ్ర స్వరంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై విరుచుకు పడ్డారు. గురువారం విజయవాడ పాతబస్తీలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైసీపీ అధినేత పై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబు కృషి వల్ల ఏపి అనేక మంది పెట్టుబడి దారులు వస్తున్నారనిపరిశ్రమలు ఏర్పాటు కోసం చాలా మంది ప్రభుత్వం పై నమ్మకం తో వచ్చారనిఈ పరిస్థితుల్లో వంశీ నివాసంలో వారంతా కలిసి రాష్ట్రం లో అల్లర్లు చేసేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పెట్టుబడులు రావని నీచంగా వైసిపి సైకోలు ఆలోచన చేస్తున్నారని మండి పడ్డారు.

**పేర్ని నాని విశ్వాసం లేని కుక్క** పేర్ని నాని ఒక విశ్వాసం లేని కుక్క గా అభివర్ణించారు. రేషన్ బియ్యం బొక్కేసింది నిజం కాదా,.... స్థలాలను కబ్జా చేసింది వాస్తవం కాదా....నాడు నా భార్య ను అరెస్టు చేయకుండా చంద్రబాబు ఆపారని చెప్పిన నువ్వేఇప్పుడు జగన్ డైరెక్షన్ లో నీచంగా మాట్లాడతావా...?దసరా ఉత్సవాల సమయంలో పులి వేషగాళ్ల తరహాలో ఇప్పుడు వ్యవహరిస్తున్నారని హేళన చేశారు. జనాల వద్ద మామూళ్లు వసూళ్లు చేసికోట్లాది రూపాయలు దోచుకున్న వ్యక్తులు మీరుకొడాలి నాని ఇంట్లో సామాన్లు మొత్తం చెడిపోయాయని వాళ్లే చెప్పారు. వంశీ ఇప్పటికే ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నాడురాత్రి సైగ చేయాలా... రప్పా రప్పా అంటారామీకు సిగ్గు శరం ఏమాత్రం ఉన్నాయని ప్రశ్నించారు. మా నాయకుడు అరగంట సమయం ఇస్తే మీ సంగతి ఏమిటో తేలుస్తాం. మీ అరాచకాలను అడ్డుకుని ధైర్యం గా నిలబడ్డ వ్యక్తులం మేముమీలాగా డబ్బులు పుచ్చుకుని నోరు పారేసుకునే వాళ్లం కాదు. మా నాయకుడి కోసం మా ప్రాణాలు అయినా ఇస్తామని బుద్దా స్పష్టం చేశారు.

**ఏరా పేర్ని నానీ...లోకేష్ బాబును ఏరా అంటావా?**

ఇంకొక సారి చంద్రబాబు, లోకేష్ లను అవమానంగా మాట్లాడితే సహించేది లేదు.జగన్ ఇప్పుడు బిసిల మీద కపట ప్రేమ చూపుతున్నాడు మాచర్ల లో నా మీద దాడి జరిగితే అప్పుడు బీసిలు గుర్తు లేదానా పై దాడి చేసిన తురకా కిషోర్ కు మున్సిపల్ ఛైర్మన్ ఇచ్చావు. చంద్రయ్య ను దారుణంగా చంపితే హంతకులను అరెస్టు చేయలేదే? ఇప్పుడు నువ్వా బీసీ లకల గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. డిజిపి ఆధ్వర్యంలో ఏపి లోలా అండ్ ఆర్డర్ సక్రమంగా నడుస్తుంది. అటువంటి వ్యక్తి ని డాన్ అంటావాపిఎస్సార్ ఆంజనేయులు అరాచకాలు నీకు కనిపించ లేదా.... ఉండవల్లికి పిఎస్సార్ మంచోడు అంట.. ఎలా మంచోడో చెప్పాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. చంద్రబాబు ఇంటి మీదకు వచ్చిన జోగి రమేష్ కి మంత్రి పదవి ఇచ్చావు.అడ్డుకున్న మామీద కేసులు పెట్టావు. అందుకే 175 నావే అంటే...ప్రజలు కేవలం 11 సీట్లు ఇచ్చారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి గుర్తు చేశారు.ఇప్పుడు నీ సభలకు వచ్చేది కేవలం పిల్ల సైకోలు మాత్రమేప్రజలు ఎవ్వరూ నీ ముఖం చూడటానికి కూడా ఇష్ట పడటం లేదునీ ఇంట్లోకి బిసి, ఎస్సీ, ఎస్టీలను ఎప్పుడైనా రానిచ్చావా రాష్ట్రం శాంతిభద్రతల కు విఘాతం కలిగించాలని జగన్, సైకోలు కుట్రలు చేస్తున్నారని బుద్దా ఆరోపించారు.

**పెట్టుబడులు అడ్డుకోవాలని చూస్తే సహించం** చంద్రబాబు ముసలివాడు అంటారా.ఆయనలాగా పని చేసే దమ్ము మీలో ఎవరికైనా ఉందా ఢిల్లీలో అందరినీ కలిసి ఆ వివరాలు ప్రజలకు చెబుతున్నారు. మీ జగన్ ఢిల్లీ వెళ్ళి ఒక్కసారైనా ఏం చర్చ చేశారో చెప్పారా..?చంద్రబాబు, లోకేష్ లపై అనవసరంగా నోరు పారేసుకుంటే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతాం జాగ్రత్త అని బుద్దా అన్నారు.

# వైసీపీ మహిళా కార్పొరేటర్లు మంత్రికి వ్యతిరేకంగా చీపుర్లతో నిరసన.

**ప్రతిగా తెలుగుదేశం మహిళ నాయకులు పేర్ని దిష్టిబొమ్మ దగ్ధం.**





**మచిలీపట్నం జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం లో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ వరుస నిరసనలతో రాజకీయం వేడెక్కుతోంది. సమీప కాలంలో ఎటువంటి ఎన్నికలు ల లేకపోయినా ,మచిలిపట్నంలో రాజకీయాలు రోజురోజుకి హీట్ ను పెంచుతున్నాయి. మంత్రి కొల్లు రవీంద్ర , మాజీ మంత్రి పేర్ని నానిల మధ్య పరస్పర ఆరోపణల పర్వం తారాస్థాయికి చేరుకుంటున్నాయి.ఇరువర్గాలు పోటాపోటీగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. రాజకీయ ఆరోపణలు ,ప్రతి ఆరోపణలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర పై పేర్ని వెంకట్రామయ్య (నాని) చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలుగు మహిళలు పేర్ని నివాసం సమీపంలో రామానాయుడు పేట సెంటర్ లో చీపుళ్ళతో ఆందోళన చేశారు. పేర్ని నానికు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అందుకు ప్రతిగా వైసిపి మహిళా విభాగం నాయకులు, కార్పొరేటర్లు, మేయర్ ,డిప్యూటీ మేయర్లు మంత్రి కొల్లు రవీంద్ర నివాసం సమీపంలో జవ్వారుపేట సెంటర్లో చీపుళ్ళతో పెద్ద ఎత్తున్న మహిళలు ఆందోళన నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరల రామానాయుడు పేట సెంటర్ కు వచ్చి మాజీమంత్రి ,వైసీపీ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు పేర్ని నాని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పేర్ని నానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నోటిశుద్ధి లేకపోతే దేహశుద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు పేర్ని నానిని హెచ్చరించారు. పేర్ని నానిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు .మచిలీపట్నం రాజకీయం ఒక్కసారిగా ఈ తరహాలో ఇరు పార్టీకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆందోళన, ప్రతి ఆందోళనలు నిర్వహిస్తున్నా ఈనేపథ్యంలో మచిలీపట్నంలో రాజకీయ ఉద్రిక్త వాతావరణం నెలకొందినప్పటికీ వైసిపి శ్రేణుల ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు వైసిపి నాయకుల ఆందోళనను అడ్డుకొనడంతో ఉద్రిక్త వాతావరణం ఒక్కసారిగా సద్దుమణిగింది. అయితే మున్ముందు ఈ ఆరోపణలు,ప్రతి ఆరోపణలు ఏ స్థాయికి వెళు తుందో తెలియని పరిస్థితి. ఇప్పటికీ మించింది ఏమి లేకపోయినా ఇరువర్గాలు సమన్వయంతో ఒకరికొకరు వ్యక్తిగతంగా విమర్శలకు దిగకుండా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.- సిఐటియు డిమాండ్.



**జగ్గయ్యపేట జులై 17 (వార్తప్రభ)**మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. గత రెండు రోజులుగా మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నా సమ్మెకు మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్మికులకు మధ్యంతర భృతి ఇవ్వాలని, పిఆర్సి కమిటీ వెంటనే నియమించాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, గత సమ్మె కాలపు ఒప్పందంలో భాగంగా గ్రాట్యూటీ చెల్లించాలని, ఎక్స్గ్రేషియా గ్రూప్ 10 లక్షలు ఇవ్వాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె సమ్మె చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం 17 రోజులు సమ్మె చేసిన సందర్భంగా అప్పటి ప్రభుత్వం ఇచ్చిన సమ్మె ఒప్పందాల జీవోలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులకు తల్లికి వందనం వేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మిక నాయకులను చర్చలకు పిలిచి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు డి నరేంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పారా ఎలకమ్మ, కంది రంగమ్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి.






**విజయవాడ పశ్చిమ, జులై 17 :- (వార్తా ప్రభ ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి జూనియర్ వారెంట్ ఆఫీసర్ సూరజ్ చెప్పారు. పాతబస్తీలోనే ఎస్ కే పి వి వి హిందూ హైస్కూల్ ఎన్సీసీ అధికారి బి. బ్రహ్మేశ్వర రావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు ఎన్సిసి విద్యార్థులకుమొక్కల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాస రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది విద్యార్థులు తమ ఇంటి నుంచే మొదలు పెట్టాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించే బాధ్యత కూడా విద్యార్థులే తీసుకోవాలన్నారు. అనంతరం సార్జెంట్ ఆర్. బిస్ట్ ను కలుపుకుని వారెంట్ ఆఫీసర్ సూరజ్ ఎన్సిసిలోకి విద్యార్థుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టారు. వయసు, విషయ పరిజ్ఞానం, దేహ దారుఢ్యం అనుసరించి 50 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు యు. వెంకటేశ్వరరావు, కె. శ్రీనివాస్, డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, జి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ లో బి సి ఉద్యోగుల గ్రీవెన్స్ జాయింట్ మీటింగ్స్ కోన సాగించండి

**ఆర్టీసీ ఎమ్ డి,పిడిటి కమిషనర్ ద్వారకా తిరుమల రావు కి వినతిపత్రం అందజేత**



**విజయవాడ పశ్చిమ జూలై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డి సీ హౌస్ లో ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పి శేషగిరిరావు ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ కార్పొరేషన్ గా ఉన్న సమయంలో ఆర్టీసీలో ఉన్న 47% పైగ ఉన్న బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా ఉన్న గ్రీవెన్స్ జాయింట్ మీటింగులను నిర్వహించేవారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన తరువాత ఆ జాయింట్ మీటింగు అవకాశం లేదని పాయింట్ మీటింగులను నిలిపివేశారు. అయితే సుమారుగా సగం బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతున్న ఈ గ్రీవెన్స్ జాయింట్ మీటింగ్లను పునరుద్ధరించాలని కోరుతూ ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు నేతృత్వంలో ఆర్టీసీ ఎండి, పిటిడి కమిషనర్ ద్వారకా తిరుమల రావు ని కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండి ద్వారకా తిరుమల రావు మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తో మాట్లాడుతూ గతంలో ఉన్న విధానం లేని కారణంగా ఈ గ్రీవెన్స్ లో మీటింగ్ లో నిలిపివేయడం జరిగిందని, ఈ విజ్ఞప్తిపై ప్రభుత్వానికి పంపుతామని, తద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎన్ వి రావు , బాయనశేఖర్ బాబు , అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి ఈ. కృష్ణరావు, అసోసియేషన్ నాయకులు కేఎం.లక్ష్మణుడు, వి. జె. రత్నం, వి. జానకి రామ్, టీ.సూరిబాబు, పి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ కు జై భవాని దీక్షా మండలి ఆధ్వర్యంలో ఆషాడం సారె సమర్పణ

**విజయవాడ పశ్చిమ, జూలై 17:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి జై భవాని దీక్ష మండలి వ్యవస్థాపకులు మద్ది మల్లికార్జునరావు గురుభవాని మోహిని దంపతుల సారధ్యంలో ఆషాడం సారే ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా దుర్గమ్మ సన్నిధిలో కోలాటం, లలిత సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. అలాగే దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మద్ది మల్లికార్జునరావు గురుభవాని మాట్లాడుతూ ఆషాడ మాసంను పురస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో తమ జైభవాని దీక్ష మండలి తరపున అమ్మవారికి సారే సమర్పించడం జరిగిందని చెప్పారు. తమ దీక్షా మండలికి చెందిన దాదాపు 250 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి సారెను సమర్పించినట్లు ఆయన వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో అఖిలభారత భవాని దీక్ష పీఠం అధ్యక్షులు గణేష్ గురు భవాని, సభ్యులు బగ్గ రాము, సూరిబాబు గురు భవాని తదితరులు పాల్గొన్నారు.



# టిడ్కో కాలనీలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయండి

● హోం మంత్రి అనితకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,జూలై 17 (వార్తాప్రభ) :** బొమ్మలూరు రోడ్డులోని టిడ్కో మరియు ఎన్టీఆర్ కాలనీల పరిధిలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో నూతనంగా నిర్మితమవుతున్న పోలీస్ శిక్షణ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఏపీ హోం మంత్రి వంగలపూడి అనితను ఎమ్మెల్యే రాము గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీ మరియు టిడ్కో కాలనీల్లో ప్రస్తుతం నివాసముంటున్న కుటుంబాలు, రానున్న రోజుల్లో పెరగనున్న కుటుంబాల నిష్పత్తి వివరాలను ఎమ్మెల్యే రాము, హోంమంత్రి అనితకు వివరించారు. ఈ రెండు కాలనీల పరిధిలో మూడు పోలీస్ స్టేషన్లకు సరిపడా జనాభా రానున్న రోజుల్లో పెరుగుతారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మంత్రి అనితతో అన్నారు. తొలుత పోలీస్ శిక్షణా కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొని భూమి పూజ చేశారు.

# ప్రభుత్వ & ఐటిఐల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**గుడివాడ,జూలై 17 (వార్తాప్రభ) :** ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ ల్లో మొదట విడత కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల కన్వీనర్ / ప్రిన్సిపల్ శ్రీమతి ఓ. మంజులా దేవి తెలిపారు. ఎనిమిది, పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటిఐ. ఏపీ. జీవోవి. ఇన్ లో దరఖాస్తులను ఈనెల 20వ తేదీ లోగా డౌన్లోడ్ చేసుకుని పూర్తిచేసి 22వ తేదీలోగా విద్యార్హత ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని చెప్పారు. సందేహాలను నివృత్తి కోసం గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని హెల్ప్ డెస్క్ ని సంప్రదించాలని, 08674-295953, 8297574757, 9346118232 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దరఖాస్తులు పూరించే సమయంలో ఏ తప్పు రాకుండా చూసుకోవాలని కౌన్సిలింగ్ సమయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోతే ప్రవేశానికి అనర్హులుగా ప్రకటిస్తామని చెప్పారు.

# పన్ను బకాయిల వసూళ్ళు పూర్తిస్థాయిలో జరగాలి -మున్సిపల్ కమిషనర్ మనోహర్



**గుడివాడ,జూలై 17 (వార్తాప్రభ) :** గురువారం పురపాలక సంఘం సమావేశం హాలులో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ ఆఫీసర్ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలతో అండర్ అస్సెస్డ్ మరియు అన్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను మరియు నీటి చార్జీలు వసూళ్ళ గురించి మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చేయుట జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న అన్ని అసెస్మెంట్ లు సర్వే చేసి తక్కువగా పన్ను పడుతున్న వాటిని గుర్తించి పన్ను సవరణలు చేయవలసినదిగా చర్యలు తీసుకోవాలని, అలానే పన్ను బకాయిలు గుర్తించి వసూళ్ళు పూర్తిస్థాయిలో జరిగేటట్లు పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే రెవెన్యూకు సంబంధించి పలు అంశాలపై అధికారులకు సూచనలు అండ్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 సర్వే మీద కీలక సూచనలు ఇచ్చారు. ఈ క్రమంలో పట్టణంలో ఉన్న అన్ని వార్డు సచివాలయాలలో వార్డు సభలు ఏర్పాటు చేసి అర్హులను బంగారు కుటుంబాలు గా గుర్తించి ఆ కుటుంబాలకు మార్గదర్శులను జత పరచవలసినదిగా ఆదేశించారు.

# దివంగత గోళ్ళ వెంకటేశ్వరరావుకు మంత్రి సారధి ఘన నివాళి



**ఆగిరిపల్లి,జూలై 17 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు గోళ్ళ రాజు, తండ్రి గోళ్ళ వెంకటేశ్వరరావు (ఎన్టీఆర్) గుండెపోటుతో మరణించగా ఈరోజు రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి ఈదర గ్రామంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి జె పి నాయకులు జి. ఆర్. కె. రంగారావు, ఈదర సర్పంచ్ దొండపాటి ఏసు పాదం,మండల అధ్యక్షులు నక్కనబోయిన వేణు, నెరుసు సతీష్ మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లూట్ ఇండియా" మోడల్‌ను తక్షణమే ముగించాలి

-ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్, అమరావతి కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు వల్లూరు భార్గవ్

**విజయవాడ,జూలై 17 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ నేడు ఒక బలమైన హెచ్చరిక జారీ చేస్తోంది బిజెపి నడుపుతున్న ఈ "లూట్ ఇండియా" మోడల్‌ను తక్షణమే అడ్డుకట్ట వేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్, అమరావతి కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు వల్లూరు భార్గవ్ అన్నారు. ఇప్పటివరకు దేశంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలు అమ్మింది చాలని, ఇక దేశం అమ్మకానికి లేదన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును అభివృద్ధి ముసుగులో అవినీతిపరులైన కార్పొరేట్ స్నేహితులకు మళ్లించడం కొనసాగించకూడదనీ స్పష్టం చేశారు.

# సమన్వయంతో పని చేయండి.. ప్రజల సమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యే రాము

-గుడివాడ మండల అధికార యంత్రాంగంతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,జూలై 17 (వార్తాప్రభ) :** గుడివాడ మండల పరిధిలోని అధికార యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు కూటమి ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. పార్టీలకతీతంగా స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యతనిస్తూనే సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి పెట్టాలని సమావేశంలో ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం గ్రామాల వారిగా సమస్యలపై అధికార యంత్రాంగం తో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. సాకులు చెప్పకుండా అధికార యంత్రంగమంత సమన్వయంతో పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనేదే తమ లక్ష్యం అన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, గ్రామాల వారీగా సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాను అన్ని విధాలుగా సహకరిస్తానని ఉద్యోగులకు ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎండిఓ విష్ణు ప్రసాద్, తాసిల్దార్ కిరణ్ కుమార్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రగడ్డ రవి, మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, గోకవరపు సునీల్, వీర బసవయ్య, చీకటి శేషగిరిరావు, రేమల్లి రజనీకాంత్, గొర్రెపత్తి సుబ్బారావు, వంశీకృష్ణ, రంజిత్ కుమార్, కైలేదాసు, సొంటి నాగేశ్వరరావు, కాటూరి శివాజీ, రాధాకృష్ణ, ఇస్సాకు, తాతయ్య, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, మండల పరిధిలోని అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి సైకోతనానికి నిదర్శనం గుడివాడ ఘటన..

● కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు

**గుడివాడ,జూలై 17 (వార్తాప్రభ) :** జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి పేర్ని నాని ద్వారా రాష్ట్రంలో కాపు, బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల మధ్య చిచ్చు పెట్టి వారి కులంలో వారే కొట్టుకునే విధంగా చేసి రాజకీయ లబ్ది పొందాలని చూడడం జగన్ రెడ్డి యొక్క సైకోతనానికి నిదర్శనమని అందుకు ఉదాహరణ గుడివాడ నియోజకవర్గంలో జరిగిన సంఘటన అని కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు ఆరోపించారు. గురువారం గుడివాడలో మజ్జాడ నాగరాజు మీడియాతో మాట్లాడుతూ కొన్ని నియోజక వర్గంలో కూటమి పార్టీ ముసుగులో కోవర్టులు ప్రజల్లో వైసిపి పార్టీకి సానుభూతి పెరిగే కార్యక్రమాలు చేపడుతున్నారు కాబట్టి ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలి. అప్రమత్తంగా ఉండే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు పవన్ కళ్యాణ్ తో పాటు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటమరెడ్డి శ్రీధర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకోవాలి. వైసిపి పార్టీ చేపట్టిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమం ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం విశాఖపట్నం మరి కొన్ని నియోజకవర్గాల్లో కొనసాగిస్తున్న ప్రజల నుండి




అంత స్పందన రాలేదు. రాజకీయ చైతన్యం కలిగిన కృష్ణా జిల్లాలో కులాల మధ్య కుమ్ములాట పెట్టే కార్యక్రమానికి బాధ్యత పేర్ని నాని తీసుకున్నారు. కాబట్టి ప్రజలందరూ చాలా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. తప్పు చేసినప్పుడు ఏ కులస్తుడైన ఒకటే చట్ట పరంగా ఈ విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేర్ని గుర్తు పెట్టుకుంటే మంచిదని నాగరాజు సూచించారు.

# ఉన్నత కెరీర్ దిశగా ఇష్టపడి చదవండి..

● ఐఐటీ, నీట్ పరీక్షల్లో మంచి ర్యాంకులకు కృషి చేయండి ● ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి ● గురుకుల విద్యార్థులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ● పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

**విజయవాడ,జూలై 17 (వార్తాప్రభ) :** గురుకులం విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని.. వీటిని సద్వినియోగం చేసుకొని, ఇష్టపడి చదివి ఐఐటీ, నీట్ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జి.కొండూరు మండలం, కుంటముక్కల డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. గురుకులం పరిసరాలతో పాటు తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ తదితరాలను పరిశీలించారు. జేఈఈ, నీట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కొద్ది రోజుల్లోనే పోటీ పరీక్షల సబ్జెక్టు నిపుణులు కూడా అందుబాటులోకి వస్తారని, బాగా చదువుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యతో కెరీర్ పరంగా ఉన్నత స్థానాలను అందుకోవచ్చన్నారు. విద్యతో పాటు భోజనం, వసతి తదితరాల పరంగా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రాజీలేకుండా ప్రాధాన్యమిస్తోందని, ఈ నేపథ్యంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు ప్రణాళిక ప్రకారం ప్రయత్నించాలని.. తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.



ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుకునే ఎందరో మంచి స్థానాలకు వెళ్లారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలన్నారు. గురుకులం పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబుద్ధులు నేర్చుకునేలా చొరవచూపాలని గురుకులం సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట గురుకులం వైస్ ప్రిన్సిపల్ ఎన్.సుభాషిణి, సిబ్బంది ఉన్నారు.

# పేదరికంలేని సమాజం కోసం కృషి: కలెక్టరు ఆర్.మహేష్

**అమలాపురం,జూలై 17 (వార్తాప్రభ) :** పేదరికం లేని సమాజం కోసమే జిల్లాలో 64 వేల బంగారు కుటుంబాల పేదలను పైకి తీసుకుని వచ్చేలా ముందుకు రావాలనీ ధనవంతులు ఈ కార్యక్రమంలో భాగ స్వామ్యం కావాలని జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.అమరావతి నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్ నిర్వహించి స్వర్ణాంధ్ర పి4, పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ ,ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకాల పురోగతి పై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమా నతలు తొలగించి పేదరికం లేని సమాజాన్ని రూపొందిం చాలన్నదే పీ4 కార్యక్ర మం ప్రధాన ఉద్దేశ్య మన్నారు. పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు మద్దతుగా నిలవాలన్నారు. సమాజంలో 10 శాతంగా ఉన్న ధనవంతులు, అట్టడుగు పేదరికంలో ఉన్న 20 శాతం మంది బంగారు కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా జీరో పేదరికం సాధనకు పాటు పడాలని సూచించారు పీ4 ద్వారా నిరుపేదల జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు చేయూత నివ్వడమే పథక లక్ష్యమన్నారు. పేదలకు సేవచేద్దామని, వారి జీవన ప్రమాణాల స్థాయిని పెంచేందుకు సంకల్పించి సదుద్దేశ్యంతో ఉన్న ధనవంతులకు పీ4 కార్యక్రమం ఒక మంచి వేదికన్నారు. జిల్లాలో ఇంత వరకు 64వేల మంది బంగారు కుటుంబాలను గుర్తించామని, బంగారు కుటుంబాలకు మార్గద ర్శకులు అండగా నిలవాలన్నారు. పీ4 కార్యక్రమంపై మార్గదర్శ కులపై ఎటువంటి ఒత్తిడి లేదని, వారికి వారు స్వ చ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. మార్గదర్శకులు నిధులు ఇవ్వడమే కాక పీ4 స్ఫూర్తిని అర్థం చేసుకుని బంగారు కుటుం బాలకు వారు అందించే సాయం ఏ విధంగా ఉపయోగపడు పడుతుం దనే కోణంలో బంగారు కుటుంబాలలో సమస్యలు తెలుసుకుని, ఆయా కుటుంబాలలోని పిల్లలకు విద్య, వారి జీవనోపాధికి అవసరమైన, ఉద్యోగ, ఉపాధి అవకా శాలు కల్పించడం, ఆ కుటుంబం అభివృద్ధి వైపు అడుగులు వేసేలా మార్గదర్శి చేయూత అందించాలన్నారు ఆ వివరాలను పీ4 వెబ్సైటులో పొందు పరచాలన్నారు.జిల్లాలో మరింత మంది మార్గదర్శులను గుర్తించి పీ4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసి జిల్లాలో పేదరికాన్ని రూపుమా పేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పలు మార్లు సమావేశాలు నిర్వహించి మార్గదర్శకుల



కు పీ4 కార్యక్రమం స్ఫూర్తిని తెలపాలన్నారు.అధికారులు సమన్వయం తో ప్రతీ నియోజక వర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాల న్నారు. ముఖ్య మంత్రి ఆశయాల మేరకు స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యా లకు అనుగుణంగా జిల్లా,నియోజకవ ర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లను ఏటా 15 వృద్ధి రేటు లక్ష్యంతో జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు నియో జకవర్గ ప్రత్యేక అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, విజన్ యాక్షన్ ప్లాన్ తుది ప్రణాళికను స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయ న్నారు జిల్లా, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. పీఎం ఆదర్శ గ్రామ యోజన పథకానికి సంబంధించి 55 గ్రామాలలో సర్వే నిర్వ హించి మొదటి దశలో 25 విలేజ్ డెవలప్మెంట్ ప్రణాళికలు రచించడం జరిగిందన్నారు రెండోదశ కొనసాగుతుందన్నారు, షెడ్యూల్డ్ కులాల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ పథకం ద్వారా, గ్రామాలలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి రంగాలలో అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అభివృద్ధి చెందిన గ్రామాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవడం అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ షెడ్యూల్డ్ కులాల ప్రజల జీవితాలను మెరుగుపరచడం.గ్రామాలలో సామాజిక,ఆర్థిక అసమానతలను తగ్గించడం.గ్రామాలలో మౌలిక సదుపాయాలు సేవల నాణ్యతను మెరుగుపరచాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవలు స్లాట్ బుకింగ్ ఏపీఎస్ఆర్టీసీ సర్వీసులు బస్టాండ్లు సౌకర్యాలు నిత్యావసరాల సరఫరా దీపం 2 సబ్సిడీ రాయితీ అవినీతికి తావు లేకుండా రియంబర్ చేయడం ఉద్యోగుల సేవలు సంతృప్తికరంగా అందించడం అంశాలలో ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 19వ తేదీ మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిరోధించి ప్రత్యామ్నాయ సంచులు వినియోగంలో తేవాలని విస్తృత ప్రచారం గావిం చాలన్నారు.

# ఉన్నత చదువులకు గుడివాడ రోటరీ ఆర్థిక సాయం



**గుడివాడ,జూలై 17 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జొన్నలగడ్డ చందన చరిష్మా కాలేజీ ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్లబ్ సభ్యులు, గవిర్నేని చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సేకరించిన 33వేల రూపాయల చెక్‌ను పాప తల్లికి క్లబ్ కౌన్సిలర్, గవిర్నేని బాబు శ్రీకర్, క్లబ్ అధ్యక్షులు యలమంచిలి నాగేశ్వరరావు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా బాబు శ్రీకర్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ అండగా ఉంటుందని, విద్యార్థులు దానిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి గుళ్లపల్లి కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# యెమినేటి వెంకటేష్‌కు బివిపి చేయూత



**గుడివాడ,జూలై 17 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ సమీపంలోని మీర్జాపురం గ్రామానికి చెందిన యెమినేటి వెంకటేష్ అనే దివ్యాంగునికి భారత్ వికాస్ పరిషత్ (బివిపి) కృత్రిమ పాదం అందించేందుకు గుడివాడ బివిపి నేతలు తమ వంతు చర్యలు ప్రారంభించారు. దివ్యాంగుడు వెంకటేష్‌కు అవసరమైన కృత్రిమ పాదానికి హైదరాబాద్ వారితో మాట్లాడి సంబంధిత అవసరమైన వివరాలను అందజేశారు. త్వరలోనే వెంకటేష్‌కు హైదరాబాద్ వెళ్ళేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బివిపి రాష్ట్ర నాయకులు రూపచంద్ జైన్, గుడివాడ బివిపి అధ్యక్షురాలు హారిక, రాధాకృష్ణ, చైతన్యలు హైదరాబాదుకు స్వయంగా వెళ్ళి ఈ ఏర్పాట్లును పూర్తి చేశారు.

# 'ఖేలో ఇండియా' కింద కాకినాడలో క్రీడల అభివృద్ధికి సహకరించండి

● కేంద్ర మంత్రి మాండవీయ ను కోరిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**కాకినాడ, జూలై 17 (వార్తాప్రభ) :** కాకినాడ పార్లమెంటు పరిధిలో ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా క్రీడలను అభివృద్ధి చేసేందుకు ' ఖేలో ఇండియా ' కింద మౌలిక వసతులు కల్పించాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులుతో కలసి కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ ను ప్రత్యేకంగా కలిసి కాకినాడ పార్లమెంట్ పరిధిలో క్రీడ అభివృద్ధిపై చర్చించారు. జిల్లా కేంద్రం కాకినాడ లో గల జిల్లా క్రీడామైదానంలో మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్ లో మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహించే అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రి కి ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడల నిర్వహణ ద్వారా రాష్ట్రంలో మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ కు మరింత ప్రాముఖ్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



జాతీయ బీసీ సంక్షేమ సంఘ సమావేశాన్ని బీసీ నేత లాక వెంగళరావు యాదవ్ నేతృత్వంలో భారీ స్థాయిలో నిర్వహిస్తున్న సందర్భంగా వారిని వారి కార్యాలయంలో ప్రకాశం జిల్లా బీసీ సంఘ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్, పాలెం చెంచయ్య, మెట్ల చెంచయ్య యాదవ్, ఆర్టీసీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు

—విజయవాడ,జూలై 17 (వార్తాప్రభ) :

# పెడన ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏక్ పెడ్ మాకేనామ్ కార్యక్రమం




పెడన,జూలై 17 (వార్తాప్రభ) : కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు తల్లికి వందనం పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో అనేక చోట్ల ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా మేరా యువ భారత్ మై భారత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో గురువారం పెడన నియోజవర్గంలోని పెడన పట్టణంలోని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ ఇంటర్ కాలేజ్ నందు ఏక్ పెడ్ మాకే నామ్ తల్లికి తల్లి పేరుతో ఒక మొక్క నాటండి అనే కార్యక్రమం చేయడం జరిగింది ముందుగా ఈ కార్యక్రమంలో భాగంగా కాలేజీ విద్యార్థులకు నాలెడ్జ్ కాంపిటీషన్స్ పెట్టడం జరిగింది అనంతరం కాలేజీ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ మీడియో అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కృష్ణా జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టి కృష్ణ ప్రసాద్ ఎకానమిక్స్ లెక్చరర్ రాజ్యలక్ష్మి జూనియర్ లెక్చరర్ ఎం.వి గంగాధర్ లు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. అనంతరం ఏక్ పెడ్ మాకే నామ్ ప్రతిజ్ఞ నువిద్యార్థులతో చదివించడం జరిగింది

# ఉన్నత కెరీర్ కోసం ఇష్టపడి చదవండి

- ఐఐటీ, నీట్ పరీక్షల్లో మంచి ర్యాంకులకు సాధించాలి
- ప్రభుత్వ అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి
- కుంటముక్కల గురుకుల విద్యార్థులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాన్ని సందర్శించిన కలెక్టర్





జి.కొండూరు,జూలై 17 (వార్తాప్రభ) : ఉన్నత కెరీర్ కోసం విద్యార్థినులు ఇష్టపడి చదవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామ శివారు డా. బీ.ఆర్. అంబేద్కర్ గురుకులం ను కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఉదయం సందర్శించారు.గురుకులం పరిసరాలతో పాటు తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ తదితరాలను పరిశీలించారు.జేఈఈ, నీట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. గురుకులం విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకొని ఐఐటీ, నీట్ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు.కొద్ది రోజుల్లోనే పోటీ పరీక్షల సబ్జెక్టు నిపుణులు కూడా అందుబాటులోకి వస్తారని, బాగా చదువుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యతో కెరీర్ పరంగా ఉన్నత స్థానాలను అందుకోవచ్చన్నారు. విద్యతో పాటు భోజనం, వసతి తదితరాల పరంగా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రాజీలేకుండా ప్రాధాన్యమిస్తోందని, ఈ నేపథ్యంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కు ప్రణాళిక ప్రకారం చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుకునే ఎందరో మంచి స్థానాలకు వెళ్లారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలన్నారు.గురుకులం పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబుద్ధులు నేర్చుకునేలా చొరవచూపాలని గురుకులం సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కలెక్టర్ వెంట గురుకులం వైస్ ప్రిన్సిపాల్ ఎన్.సుభాషిణి, సిబ్బంది ఉన్నారు.

# యాదవ్ రెజిమెంట్ ను వెంటనే అమలు చేయాలి

**-యాదవ సంఘ నేతలు బొట్లా రామారావు యాదవ్, బొట్లా సుబ్బారావు యాదవ్**





ఒంగోలు,జూలై 17 (వార్తాప్రభ) : భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్ ( యాదవ రెజిమెంట్ ) ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు నగరం లో యాదవుల భారీ బైక్ మరియు కార్ల ర్యాలీ జరిగింది. పెళ్లూరు లోని గంగమ్మ దేవాలయం లో పూజలు నిర్వహించి ర్యాలీ ని ప్రారంభించారు. 1962, నవంబర్ 18 న రెజాంగ్ లా వద్ద జరిగిన భారత్ – చైనా యుద్ధములో 114 మంది యాదవ సైనికులు వీర మరణము పొందిన స్థలము నుండి పవిత్ర మట్టిని తీసుకోని కలశము లో నింపి యాదవ సైనికుల వీర త్యాగానికి గుర్తు గా లక్ష కిలోమీటర్ల కలశ రధ యాత్ర దేశం మొత్తం అన్ని రాష్ట్రాలలో జరుపుచున్న సందర్భంగా గురువారం ఉదయం ఈ యాత్ర ఒంగోలు కు చేరుకున్నది. భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్ ( యాదవ రెజిమెంట్ ) ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారత దేశ మొత్తం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రెజాంగ్ లా కలశ యాత్ర ను అఖిల భారత యాదవ మహా సభ ప్రారంభించినది. 1962, నవంబర్ 18 న రెజాంగ్ లా వద్ద జరిగిన భారత్ – చైనా యుద్ధములో 114 మంది యాదవ సైనికులు వీర మరణము పొందిన స్థలము నుండి పవిత్ర మట్టిని తీసుకోని కలశము లో నింపి యాదవ సైనికుల వీర త్యాగానికి గుర్తు గా కలశ రధము దేశం మొత్తం అన్ని రాష్ట్రాలలో యాత్ర జరుగుచున్నది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరి యాదవ్ మాట్లాడుచూ ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన 8 యుద్ధాల్లో రెజంగ్లా యుద్ధం చాలా ప్రాముఖ్యత కలిగినది. ఇది దేశానికి గర్వకారణం అని 18 నవంబర్ 1962 న, భారతదేశంలోని లడఖ్‌లోని రెజంగ్లా వద్ద చైనా తో పోరాడిందని, కుమావోన్ రెజిమెంట్ లో 120 మంది యాదవ సైనికులు ఉన్నారు. వీరికి మేజర్ షైతాన్ సింగ్ నాయకత్వం వహించారని 120 మంది అహిర్ లు ( యాదవ సైనికులు) భారతీయ సైనికులు - 5000 మంది చైనా దళాలను ఎదుర్కొన్నారు. ఈ దాడిలో 1310 మంది చైనా సైనికులను హతమార్చారని 114 మంది ధైర్యవంతులైన యాదవ రెజిమెంట్ కు చెందిన సైనికులు భారతమాత రక్షణలో అమరులయ్యారన్నారు. రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలు అధ్యక్షులు బొట్లా రామారావు మాట్లాడుచూ రెజంగ్లా యుద్ధ భూమిని 3 నెలల తర్వాత అనగా 10 ఫిబ్రవరి 1963న సందర్శించిన భారతీయ రక్షణ శాఖ శోధన బృందం నిర్ఘాంత పోయే విషయాలను చవిచూసింది. చనిపోయిన యాదవ వీరుల ఘనీభవించిన మృతదేహాలు, అప్పటికీ వారి చేతుల్లో తుపాకీలను పట్టుకుని, వారి శరీరం లో ఛాతీపై బుల్లెట్ల గాయాలను కలిగి ఉన్నాయి అని గ్రహించడమైనదని, యాదవు ల శౌర్యం వలనే చైనా దురాలోచన ప్రయత్నాన్ని విజయవంతంగా ఆపడమే కాకుండా, చుషల్ విమానాశ్రయాన్ని రక్షించకల్గింది, తద్వారా లడఖ్ ప్రాంతమంతా చైనా ఆక్రమించకుండా నిరోధించింది. వీరి జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం భారత రక్షణ శాఖ రెజాంగ్లాలో అహిర్ ధామ్ ను నిర్మించారని అన్నారు జిల్లా అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు మాట్లాడుచూ ఎందరో యాదవులు భారత దేశ రక్షణ కొరకు అనేక యుద్ధాలలో యుద్ధాలు చేసి భారత మాత ఒడిలో అమరులయ్యారని, వీరి త్యాగానికి గుర్తుగా యాదవ్ రెజిమెంట్ ను సాధించాకోవాలని, ఈ యాత్ర ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం యాదవ్ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని, లేకపోతే దశల వారీ గా ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. జోన్ అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి యాదవ్ మాట్లాడుచూ స్వతంత్ర పోరాటంలోనూ, దేశ రక్షణ కోసం ఎన్నో ఏళ్లుగా ముందుండి పోరాడి త్యాగం చేసిన ( అహిర్ ) యాదవుల కోసం అహిర్ రెజ్మెంట్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని యాదవుల సౌర్య పరాక్రమాలు దేశ ప్రజలకు తెలియజేసి న్యాయమైన యాదవ రెజిమెంట్ డిమాండ్ తో ఒక లక్ష కిలోమీటర్ ల కలశ యాత్ర ను అఖిల భారత యాదవ మహాసభ నిర్వహిస్తోన్నదన్నారు. కలశ యాత్ర కన్వీనర్ దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన 8 యుద్ధాల్లో రెజంగ్లా యుద్ధం చాలా ప్రాముఖ్యత కలిగినది అని అన్నారు. కార్పొరేటర్ నాగం వెంకట శేషయ్య మాట్లాడుచూ 114 మంది ధైర్యవంతులైన యాదవ రెజిమెంట్ కు చెందిన సైనికులు భారతమాత రక్షణలో అమరులయ్య వీరి జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం భారత రక్షణ శాఖ రెజాంగ్లాలో అహిర్ ధామ్ ను నిర్మించారన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కుట్టుబోయిన కోటి యాదవ్, కొత్తగొర్ల వెంకటేశ్వర్లు యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు శంకర్ యాదవ్, మల్లెబోయిన రాజు, పెద్దన్న యాదవ్, చెన్నుబోయిన మస్తాన్ రావు యాదవ్, కసిబిసి నాగేశ్వరరావు,ఆవుల రాధాకృష్ణ, పిగిలి శ్రీను,బొట్లా మాల్యాద్రి, కృష్ణ యాదవ్, ఆర్కే యాదవ్, బొడ్డు వేణు, బొబ్బాల భాను, మోడుబోయిన నాగేశ్వరరావు, పేరయ్య, రాజ్యలక్ష్మి, తో పాటు యాదవ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర..

- ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం థీమ్‌తో ప్రత్యేక కార్యక్రమాలు
- దుష్పరిణామాలు, ప్రత్యామ్నాయాలపై ప్రజలను జాగృతం చేయండి
- స్వయం సహాయక సంఘ మహిళలు, విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించండి
- విద్యా సంస్థల్లో ఎకో క్లబ్‌లను క్రియాశీలం చేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, జూలై 17 (వార్తాప్రభ) : ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి, సకల ప్రాణకోటి మనుగడకు పెను ముప్పు ఉందని.. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్‌కు ఫుల్‌స్టాప్ పెట్టి, ఆహ్లాదకర వాతావరణాన్ని భావితరాలకు వారసత్వంగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఈ మహత్తర లక్ష్య సాధనకు ఈ నెల 19న రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్.. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతో పాటు వివిధ ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమాల విజయవంతానికి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎస్ దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు మార్గదర్శకాలకు ఇచ్చిందని, ఇందులో భాగంగా ఈ నెల ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్‌తో కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. మెల్లమెల్లగా మన జీవితాలు ప్లాస్టిక్ ఉచ్చులో చిక్కుకున్నాయని.. ఇప్పుడు మేలుకోకుంటే మరి కోలుకోలేమని, ప్రజలు, గౌరవ ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమష్టి భాగస్వామ్యంతో ప్లాస్టిక్ కాలుష్యాన్ని సమాజం నుంచి దూరం చేద్దామని పిలుపునిచ్చారు. ర్యాలీలు, సమావేశాలు, కరపత్రాలు, కళా ప్రదర్శనలు, డిజిటల్ కంటెంట్ తదితరాల ద్వారా ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ దుష్పరిణామాలు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలుపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గ్లాస్ బాటిల్స్, క్లాత్ బ్యాగ్స్, పేపర్ ప్యాకింగ్ వంటివాటిని ప్రోత్సహించాలన్నారు. రైతు బజార్లు, అన్ని రకాల దుకాణాల్లోనూ పాలిథీన్ సంచులు ఉపయోగించకుండా పటిష్ట పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థల్లో ఎకో క్లబ్‌లను క్రియాశీలం చేసి ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌లుగా తీర్చిదిద్దేలా ప్రోత్సహించాలని, స్వయం సహాయక సంఘాల మహిళలను కూడా జాగృతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాలి...

- మార్కెటింగ్ శాఖ నిర్దేశించిన ధరలు అమలయ్యేలా చర్యలు.....
- దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించం....
- ఎస్టేట్ అధికారులకు దశ, దిశ నిర్దేశించిన జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా.



విజయవాడ,జూలై 17 (వార్తాప్రభ) : రైతు బజార్లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయడంతో పాటు, వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అధికారులను ఆదేశించారు. నగరంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో గురువారం మార్కెటింగ్, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను నేరుగా వినియోగదారులకు రైతు బజార్ల ద్వారా అమ్మకాలు నిర్వహించి రైతులు, వినియోగదారులకు మేలు జరిగేలా రైతు బజార్ల వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అర్బన్ లో తొమ్మిది, రూరల్ లో ఆరు మొత్తంగా 15 రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే కూరగాయలు, నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని రైతు బజార్లలో కచ్చితంగా అమలు చేయాలన్నారు. వ్యాపారాలు నిర్వహించే రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలన్నారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. రైతు బజార్లో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు. ఉదయం ఆరు గంటలకే అన్ని రైతు బజార్లలో ఎస్టేట్ అధికారులు విధులలో ఉండి ధరల పట్టికను సిద్ధంగా ఉంచాలన్నారు. మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన ధరలకే రైతు బజార్లలో అమ్మకాలు నిర్వహించేలా ఎస్టేట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పరిసరాలను, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ శానిటేషన్ ను మెరుగుపరచాలన్నారు. రైతు బజార్ల ప్రక్షాళనకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విధులలో అలసత్వం వహించిన, ఫిర్యాదులు వచ్చిన సహించేది లేదని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా ఎస్టేట్ అధికారులను హెచ్చరించారు.

# బలుసులమ్మ తల్లి కి ఆషాడం సారె సమర్పిస్తున్న మల్లేశ్వరం గ్రామ ఆడపడుచులు.....

- వైభవపేతంగా శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మకు ఆషాడం సారె



కృత్తివెన్ను,జూలై 17 (వార్తాప్రభ) : బంటుమిల్లి మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామ దేవతగా కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ తల్లి అమ్మవారికి గ్రామ ఆడపడుచులు ఆషాడం సారె ను గురువారం సమర్పించారు .మండల పరిదిలోని మల్లేశ్వరం గ్రామంలోని మహిళలు శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానం వద్ద నుండి పసుపుకుంకుమ ,పువ్వులు ,గాజులు ,చలిమిడి ,నూతన వస్త్రాలు,అరటి గెలలతో వందలాది మంది మహిళలు బారీగా బయలుదేరి గ్రామదేవతగా కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ తల్లి,,పుంతలమ్మ తల్లి,మహాలక్ష్మి ,పద్మావతి ,సీతాదేవి అమ్మవార్లకు ఆషాడం సారెను భక్తి శ్రద్దలతో సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపెద్దలు మంగళ వాయిద్యాలతో ,కోలాట నృత్యాలతో అంగరంగవైభవంగా ప్రారంభించి భక్తులకు అమ్మవార్ల సారెను పంచిపెట్టారు ......

# చాట్రాయి సహకార సంఘ అధ్యక్షుడిగా మోరంపూడి శ్రీనివాసరావు



నూజివీడు,జూలై 17 (వార్తాప్రభ) : నూజివీడు నియోజకవర్గం లోని మండలం, చనుబండ వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుడిగా తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. గురువారం చనుబండ సహకార సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మోరంపూడి శ్రీనివాసరావుకు పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మంత్రి కొలుసు పార్థసారథి సహయ, సహకారంతో సంఘం పరిధిలోని రైతుల ఆర్థిక అభ్యున్నతికి నిరంతరం నిస్వార్థంగా సేవలు అందిస్తానని తెలిపారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ



ఆగిరిపల్లి, జూలై 17 (వార్తాప్రభ) : ఆగిరిపల్లి మండలం,సర్నాల గూడెం ప్రాథమిక పాఠశాలకు ఉచితముగా నోట్ బుక్స్ పంపిణీ. విజయవాడ వాస్తవ్యులు విద్యా దాత, ప్రముఖ పారిశ్రామిక వేత్త,అనంత లక్ష్మీ సేవా సమితి గౌరవ అధ్యక్షులు మరియు రామకృష్ణ సమితి గౌరవ అధ్యక్షులు అయిన గోకరాజు గంగరాజు విద్యార్థులకు అవసరమైన అన్ని నోట్ బుక్స్ ఉచితముగా అందజేసి విద్యా అభివృద్ధి పట్ల తమకున్న దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె. జ్ఞాన సుందరం, ఉపాధ్యాయుని వి. విజయ మరియు విద్యార్థుల తల్లి దండ్రులు దాత అయిన గోకరాజు గంగరాజు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ లో అమ్మేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

**-వ్యవసాయ అధికారి సంధ్యారాణి**



మైలవరం,జూలై 17 (వార్తాప్రభ) : ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ లో ఎరువులు అమ్మినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి హెచ్చరించారు.స్థానిక రైతు సేవా కేంద్రంలో మైలవరం మండలంలోని ఎరువుల వ్యాపారులకు గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎరువుల వ్యాపారులకు ఏవో కొన్ని సూచనలు చేశారు. డీలర్లు అందరూ తప్పనిసరిగా స్టాకు బోర్డు అప్డేట్ ఉండాలని, రైతులకు రసాయన ఎరువుల వాడకంపై 15 శాతం తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు నానో యూరియా, నానో డి ఏ పి (DAP) వాడకంపై అవగాహన కల్పించా లని తెలిపారు.ప్రతి అమ్మకాన్ని ఈ పాస్ నందు తప్పక నమోదు చేయాలన్నారు.ఎరువులు ఎం ఆర్ పి కి మించి అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మదర్ ఎర్త్ యొక్క పునరుద్ధరణపై అవగాహన,పోషణ మరియు మెరుగుదల కొరకు పీఎం కార్యక్రమాల డీలర్లకు అవగాహన కల్పించారు.


**దేవ దాయ ధర్మ దాయ శాఖ - ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్**

రాజు పేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా

**బహిరంగ వేలము పాటల ప్రకటన**

పైన తెలిపిన సంస్థకు చెందిన వ్యవసాయ భూమి కవులునకు బహిరంగ వేలంపాట ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ ప్రకారం బహిరంగ వేలంపాట ప్రకటన.

| వ నెం. | భూమి వున్న గ్రామం మరియు మండలం | సర్వే నెం. | విస్తీర్ణం AC - Cents | ప్రథమ ధరావత్తు | బహిరంగ వేలం నిర్వహించు తేదీ & సమయము | వేలం నిర్వహించు గ్రామము & మండలము | కౌలు కాల పరిమితి |
|---|---|---|---|---|---|---|---|
| 1 | చినపారుపూడి పెదపారుపూడి మండలం కృష్ణా జిల్లా | 98 99 100 | 1.05 | 2000/- | 18/07/2025 ఉ॥ 11-30 లకు | గ్రామ పంచాయతీ కార్యాలయం చినపారుపూడి (గ్రా), పెదపారుపూడి (మం) | 3 సం॥లు (2025-26 – 2027-28) |

డా. కోపల్లె హనుమంతరావు.
వ్యవస్థాపక కుటుంబ సభ్యులు.

శ్రీమతి కే. లలిత
అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188